# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 232 | సోమవారం 18 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


## ఢిల్లీలో లోకేశ్



నేడు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ

పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ

వివిధ ప్రతిపాదనల సమర్పణ

21న వెళ్లనున్న సీఎం చంద్రబాబు

2లో

## నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకలో మంత్రి లోకేశ్



కాబోయే దంపతులను ఆశీర్వదించిన మంత్రి

పాలకొల్లులో మంత్రికి గజమాలతో ఘన స్వాగతం

మంత్రి నారా లోకేశ్ ను సత్కరించిన రామానాయుడు

10లో

## బీజేపీ పల్లె బాట

స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో కమల దళం

21, 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో రాంచందర్‌రావు పర్యటన

2లో

## 5 జిల్లాలకు రెడ్ అలర్ట్




విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమలో కుంభవృష్టి కురిసే అవకాశం

అల్పపీడనం.. వాయుగుండమయ్యే చాన్స్

ఓడరేవుల్లో మూడో నంబరు హెచ్చరిక

మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచన



# త్వరలో కొత్త టీచర్లు

- నేడో.. రేపో డీఎస్సీ మెరిట్ జాబితా విడుదల
- విద్యాశాఖ కసరత్తు
- అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు బృందాల ఏర్పాటు
- ఉమ్మడి జిల్లాలో 543 పోస్టులు
- పరీక్షలు రాసింది 22,648 మంది
- టెట్ మార్కుల సవరణకు ముగిసిన గడువు

2లో

మెగా డీఎస్సీ-2025 ద్వారా కొత్త ఉపాధ్యాయుల నియామకానికి విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, జడ్పీ, మున్సిపల్ యాజమాన్యాల పాఠశాలల్లో మొత్తం 543 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇప్పటికే అభ్యర్థుల మార్కులను విద్యాశాఖ విడుదల చేసింది. తదుపరి మెరిట్ జాబితా, రిజర్వేషన్ కం రోస్టర్ మార్గదర్శకాల మేరకు సెలక్షన్ జాబితా, అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్, పోస్టింగ్ కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా జిల్లాల వారీగా వివరాలను పంపాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో నోటీఫై చేసిన మొత్తం పోస్టుల సంఖ్య, మేనేజ్‌మెంట్, కేటగిరీ, మీడియం, సబ్జెక్టు వారీగా వివరాలు పంపాలని సూచించారు. ఈ నెల 31 నాటికి ఏర్పడే ఖాళీల సంఖ్యను కూడా ఇదే ఫార్మేట్‌లో అందజేయాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు కేటాయించేందుకు పాఠశాలల వారీగా ఖాళీల వివరాలు, అసలు టీచరే లేకుండా కేటగిరీ-3/4 ల్లో ఉన్న స్కూల్స్ వివరాలు, ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో నూతనస్థానాలకు బదిలీ అయినా రిలీవర్ లేక పాత స్కూలులోనే కొనసాగుతుంటే ఆ పాఠశాల వివరాలు, 50వాతం మందికి పైబడి టీచర్లు లేని పాఠశాలలు మొదలైన వివరాలను సేకరించడానికి జిల్లాస్థాయిలో ఈనెల 18న బ ృందాలను నియమించి, నిరీ?త ఫార్మేట్‌లో క్షేత్రస్థాయి నుంచి డేటాను తీసుకోవాలని ఆదేశించారు. - ఉమ్మడి జిల్లాలో 543 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ, జడ్పీ, మండల పరిషత్, మున్సిపాలిటీల్లో 458 పోస్టుల ఉన్నాయి. ఇందులో ఎస్జీటీ 113, ఫిజికల్ ఎడ్యుకేషన్ -81, సోషల్-70, బయాలజీ- 34, ఫిజికల్ సైన్సు -14 గణితం -33, ఇంగ్లీషు -65, హిందీ- 11, తెలుగు -37 పోస్టులు ఉన్నాయి.



2లో

## అడ్రస్ లేని ఎంటెక్ అడ్మిషన్లు

### షెడ్యూలు ప్రకారం 6న సీట్లు కేటాయించాలి

## ధర్మవరంలో ఉగ్ర కలకలం...



2లో



## గ్రామ భూమి సమస్యలను పరిష్కరించడంలో పై స్థాయి అధికారులు విఫలం

2లో

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణి

ఇష్టానుసారంగా సమాధానాలు చెబుతున్న అధికారులు

తమ సమస్య పరిష్కారం అవుతుందో కాదో తెలియక సతమతమవుతున్న రైతులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఓర్వకల్లు మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో గత కొన్ని నెలల నుండి వస్తున్న భూమి సమస్యలను పరిష్కరించడంలో పై స్థాయి రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ప్రస్తుత గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ రైతుల సమస్యలు పరిష్కరించకపోగా గ్రామ కార్యాలయం కు వచ్చిన రైతులపై విసుక్కోవడం దురుసుగా సమాధానం చెప్పడం ప్రస్తుత గ్రామ రెవెన్యూ అధికారి తీరు. కారణం గ్రామంలో ఉన్న రైతుల రైతుల భూమి సమస్యలను పరిష్కరించాలంటే గ్రామ అధికారికి చేతులు తడపాల్సిందే.

## టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై చంద్రబాబు ఫైర్!



జూనియర్ ఎన్టీఆర్ సినిమాపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వివాదాస్పద వ్యాఖ్యలు

తెలుగు యువత నేతతో మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్

ఎమ్మెల్యే తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

గ్రూపు రాజకీయాలు, పార్టీ ప్రతిష‘కు భంగం కలిగిస్తే సహించేది లేదని స్పష్టీకరణ

మరో ఇద్దరు ఎమ్మెల్యేల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి

-మిగతా2లో

# గ్రామ భూమి సమస్యలను పరిష్కరించడంలో పై స్థాయి అధికారులు విఫలం

అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న గ్రామ రెవెన్యూ అధికారి లక్షలు దండుకొని ఎలాంటి రికార్డులు లేకపోయినా సరైన పత్రాలు లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకం ఆన్లైన్ చేయడం వంటివి వెన్నతో పెట్టిన విద్య ప్రస్తుత రెవెన్యూ అధికారి తీరు. డబ్బులు ఇవ్వని పేద రైతుల సమస్యలు పరిష్కారం చేయకపోగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ చూస్తాం చేస్తాం అని రైతులను కాలయాపన చేపిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో రైతుల సమస్య పరిష్కారం కావాలంటే గ్రామ రెవెన్యూ అధికారికి డబ్బులు చెల్లించాల్సిందే అనే తీరుగా గ్రామ రెవెన్యూ అధికారి వ్యవహరిస్తున్నారు.రైతుల నుండి లక్షలు వసూలు చేస్తూ సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎవరైనా రైతులు గ్రామ రెవెన్యూ అధికారి గురించి పై స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేసిన ఏమీ చేయలేరని ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తించడం ఈ గ్రామ రెవెన్యూ అధికారి తీరు.ప్రజల రైతుల సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతి సోమవారం కలెక్టర్ ఆఫీస్ లో జరిగే ప్రజా సమస్యల వేదిక స్పందనలో తమ అర్జీలను ఇచ్చిన కూడా తమకు న్యాయం జరగడం లేదని రైతులు వాపోతున్నారు. సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన రైతుల పట్ల పై స్థాయి రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా అసహనంగా సమాధానం చెబుతున్నారు. దీనిని బట్టి రెవెన్యూ అధికారుల తీరు పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సమాచారం ఇవ్వకుండా నోటీసు ఇవ్వకుండానే మీ సమస్య పరిష్కారం అయ్యింది అని, విచారణ అధికారులు మీ గ్రామంలో విచారణ జరిపారని మీ సమస్య పరిష్కారం అయిందని రైతులకు ఇష్టానుసారంగా సమాధానాలు చెబుతున్నారు. అర్జీలు పెట్టుకున్న రైతులు తమకు తెలుపకుండా నోటీసులు ఇవ్వకుండా గ్రామంలో ఎలా విచారణ చేపడతారని అడగ్గా పై స్థాయి రెవెన్యూ అధికారులు రైతులపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు అని రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా మండల స్థాయిలో న్యాయం జరగకపోగా జిల్లా రెవెన్యూ అధికారికి కార్యాలయంలో అర్జీలు పెట్టుకున్న అక్కడి అధికారులు తీరు కూడా తూ తూ మంత్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉయ్యాలవాడ గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారి వచ్చిన రైతుల పట్ల ప్రవర్తించే తీరు సరిగా లేకపోగా తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ఇష్టానుసారంగా సమాధానం చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. ఉయ్యాలవాడ గ్రామంలో ఉన్న రైతులు తమ భూమి సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో తెలియక అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని గ్రామంలో అన్నదమ్ముల కలిసి ఉన్న రైతులు ప్రస్తుత గ్రామ రెవెన్యూ అధికారి నిర్లక్ష్యంగా ప్రవర్తించే తీరు,

చేసే తప్పిదాల వల్ల రైతులలో తగాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా తమ గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారి పట్ల విచారణ జరిపి తమ భూమి సమస్యలను పరిష్కరించాలని, రైతులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు

# బస్..ఫుల్!

దీంతో మహిళల్లో ఉత్సాహం పెరి గింది. మూడో రోజుకే మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. ఆదివారం జిల్లాలో ఆర్టీసీకి మహిళలు పోటెత్తారు. బస్సులన్నీ కిట కిటలాడాయి.సాధారణంగా జిల్లాలో రోజుకు 32 వేల మంది మహిళలు ప్రయాణిస్తారనేది అంచనా. కానీ ఆదివారం సుమారు 50వేల మంది వరకూ మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఆగస్టు 15వ తేదీ సాయంత్రం నుంచి మహిళలకు స్త్రీ శక్తి పథకం ప్రారంభించారు. మొదటి రోజు 2,345 మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారు. 16న 31,522 మంది ప్రయాణం చేశా రు. ఆదివారం అంచనాలకు మించి ప్రయాణి కులు పెరిగారు. సుమారు 50 వేల మంది మహిళలు ప్రయాణించినట్టు జిల్లా ఆర్టీసీ అధికారి ఏలూరి సత్యనారాయణమూర్తి తెలి పారు.ఎక్కువగా సీతానగరం, పురుషోత్తపట్నం, కోరుకొండ, గోకవరం, తుని, రాజోలు, అమ లాపురం, కొవ్వూరు, తాడేపల్లిగూడెం, తణుకు, ఏలూరు, జంగారెడ్డిగూడెం వైపు వెళ్లే బస్సు లన్నీ కిటకిటలాడాయి. ఆదివారం రాజమండ్రి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రద్దీ పెరిగింది. వరుసగా మూడు రోజులు సెలవు కావడంతో బంధువుల ఇంటికి, సొంత ఊళ్లకు, ఇతర పనుల మీద వెళ్లిన వారంతా తిరిగి రావడంతో రద్దీ పెరి గింది. పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్లు కూడా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు.

**ఏజెన్సీ ప్రయాణికులకు మేలు..** జిల్లా నుంచి భద్రాచలం రోజూ 16 సర్వీ సులు నడుపుతున్నారు.పాడేరు నుంచి రాజ మండ్రి రెండు సర్వీసులు ఉన్నాయి. కానీ అం తరాష్ట్ర సర్వీసులకు ఉచిత ప్రయాణం లేక పోవడంతో ఏజెన్సీ ప్రజలకు ఇది నిరుప యో గంగా మారింది. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పం దించడం గమనార్హం.ఒకట్రెండు రోజుల్లో ప్రభు త్వం నుంచి ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్టు ఆర్టీసీ జిల్లా అధికారి వైఎస్ఎన్ మూర్తి తెలిపారు.వాడపల్లి స్పెషల్ బస్సులకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ శనివారం రాత్రి ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్టు చెప్పారు.

**కలెక్టరేట్‌కు బస్ కావాలి**

రాజమండ్రి హైవేలోని బొమ్మూరులో ఉన్న కలెక్టరేట్‌కు ప్రతీ సోమవారం పీజీఆర్ఎస్ కోసం జిల్లా నలుమూలల నుంచి అనేక మం ది ప్రజలు వస్తారు.కానీ వారికి బస్సు సౌక ర్యం లేదు. మొదట్లో బస్సులు ఒకట్రెండు నడిపినా సమయపాలన సరిగ్గా లేకపోవ డంతో సమస్య అయింది. వేమగిరి వైపు నుంచి కలెక్టరేట్ మీదుగా హైవేలో కొన్ని బస్సులు నడిపితే కడియం, అనపర్తి ప్రాం తాల నుంచి వచ్చేవారికి ప్రయోజనంగా ఉం టుందని ప్రజలు చెబు తున్నారు. నిడద వోలు నియోజకవర్గం వైపు వచ్చే బస్సులు కొన్నయినా బ్యారేజీ నుంచి ధవళేశ్వరం, కలె క్టరేట్ మీదగా నడపితే ఆ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉంటుందనే వాదన ఉంది.

# ధర్మవరంలో ఉగ్ర కలకలం

**ధర్మవరంలో వెలుగు చూసిన ఉగ్ర కార్యకలాపాలు**

**బిర్యానీ వ్యాపారి నూర్ మహమ్మద్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**పాకిస్థాన్‌కు చెందిన 30కి పైగా వాట్సాప్ గ్రూపులతో సంబంధాలు**

**యువతను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాద ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు**

**నిందితుడిని కడప జైలుకు తరలించి, కస్టడీకి కోరనున్న పోలీసులు**

**కేసుపై మరిన్ని వివరాలు రాబడతామన్న జిల్లా ఎస్పీ వి. రత్న**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో నూర్ మహమ్మద్ అనే వ్యక్తికి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయనే వార్త స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. చూడటానికి అమాయకంగా కనిపించే వ్యక్తి, తెరవెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న వాట్సాప్ గ్రూపులతో సంబంధాలు నెరుపుతూ ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నూర్ మహమ్మద్ అనే ఈ వ్యక్తితో పాటు మరో అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ వి. రత్న మీడియాకు వెల్లడించారు.ఎస్పీ రత్న తెలిపిన వివరాల ప్రకారం, ధర్మవరంలో చికెన్ బిర్యానీ విక్రయించే నూర్ మహమ్మద్‌పై కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం కొంతకాలంగా నిఘా పెట్టింది. ఇతను పాకిస్థాన్‌కు చెందిన 30కి పైగా వాట్సాప్ గ్రూపులలో సభ్యుడిగా ఉంటూ, కీలక సమాచారాన్ని పంచుకుంటున్నట్లు పక్కా ఆధారాలు సేకరించారు. అంతేకాకుండా, స్థానికంగా మసీదుల వద్ద యువకులను లక్ష్యంగా చేసుకుని, వారికి ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసేందుకు ప్రయత్నించినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆమె వివరించారు.పక్కా సమాచారంతో నిందితుడిని అరెస్ట్ చేసి,

కడప జైలుకు తరలించినట్లు ఎస్పీ రత్న పేర్కొన్నారు. అతని పాకిస్థాన్ సంబంధాలు, ఉగ్రవాద సంస్థలతో ఉన్న లోతైన సంబంధాలపై పూర్తి వివరాలు రాబట్టేందుకు నిందితుడిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తామని ఆమె స్పష్టం చేశారు. విచారణ పూర్తయిన తర్వాత మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగా, ఒక చిన్న పట్టణంలో ఉగ్రవాద నెట్‌వర్క్ బయటపడటం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# 5 జిల్లాలకు రెడ్ అలర్ట్

ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాకు ఆనుకుని పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఆదివారం అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి సోమవారం నాటికి వాయుగుండంగా బలపడనుంది. ఆ తర్వాత 24 గంటల్లో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటి ఒడిశా, ఛత్తీస్‌గఢ్ దిశగా పయనించనుంది. రుతుపవన ద్రోణి తూర్పుభాగం ఆదివారం నాటికి జగదల్‌పూర్ నుంచి బంగాళాఖాతం వరకు విస్తరించింది. ఛత్తీస్‌గఢ్‌లోని మరో అల్పపీడనం ఆదివారం విదర్భ వద్ద కేంద్రీకృతమైంది. ఇంకా బంగాళాఖాతంలోని అల్పపీడనం నుంచి ఉత్తరాంధ్ర, ఛత్తీస్‌గఢ్, విదర్భ, గుజరాత్ మీదుగా అరేబియా సముద్రం వరకు తూర్పు, పడమర ద్రోణి విస్తరించింది. వీటన్నింటి ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలపడి బంగాళాఖాతం నుంచి కొస్తాంధ్ర పైకి భారీగా తేమగాలులు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలతోపాటు యానాంకు విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం రెడ్ అలర్ట్ ప్రకటించింది. మంగళవారం ఉదయం వరకు ఆ జిల్లాలతోపాటు పలు జిల్లాల్లో కుంభవృష్టి, మరికొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆదివారం ఉత్తరాంధ్రలో అనేకచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. కోస్తాలో మిగిలిన ప్రాంతాలు, రాయలసీమలోనూ వర్షాలు పడుతున్నాయి. సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, యానాం, అంబేద్కర్ కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలో అక్కడక్కడ కుంభవృష్టి, కోస్తాలోని మిగిలిన జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయి. ఇంకా రాయలసీమలోని తిరుపతిలో భారీగా, మిగిలిన జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. సముద్రం అల్లకల్లోలంగా మారిందని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని తుఫాన్ హెచ్చరిక కేంద్రం సూచించింది. విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నంలో మూడో నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు.

**అధికారులూ అప్రమత్తం!**

అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉన్నందున హోంమంత్రి వంగలపూడి అనిత ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. అత్యవసర సేవల కోసం జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాలని స్పష్టం చేశారు. ప్రజలకు అత్యవసరమైతే విపత్తుల నిర్వహణ సంస్థ టోల్‌ఫ్రీ నంబర్లు 112, 1070, 18004250101లో సంప్రదించాలని కోరారు.

# బస్టాండ్లు కిటకిట

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి విశేష స్పందన లభిస్తోంది. వారాంతపు సెలవులు ముగియడంతో ఆదివారం బస్టాండ్లన్నీ కిటకిటలాడాయి. విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో బస్సులు ఎక్కడానికి మహిళలు పోటెత్తారు. ఆదివారం ఒక్కరోజే విజయవాడ సిటీ బస్సుల్లో 80శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఆర్టీసీ కాంప్లెక్స్ ఉదయం నుంచి రాత్రి వరకూ రద్దీగానే ఉంది. ఇక్కడినుంచి సాధారణంగా రోజుకు 32వేల మంది మహిళలు ప్రయాణిస్తారని అంచనా. అయితే ఆదివారం దాదాపు 50వేల మంది వరకూ మహిళలు ప్రయాణం చేసినట్టు జిల్లా ఆర్టీసీ అధికారి ఏలూరి సత్యనారాయణమూర్తి తెలిపారు.

**విలీన మండలాలకూ 'స్త్రీ శక్తి' వర్తింపు** విలీన మండలాలు, గ్రామాల ప్రయాణిలకు స్త్రీ శక్తి పథకం వర్తింపజేస్తున్నట్టు ఏలూరు డీపీటీవో షేక్ షబ్నం తెలిపారు. 'వీరికి ఉచితం లేదట' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ఆదివారం ప్రచురితమై కథనానికి ఏలూరు జిల్లా ప్రజా రవాణా అధికారులు స్పందించారు. రాజమండ్రి, రేపాకగొమ్ము నుంచి తెలంగాణలోని భద్రాచలం వెళ్లే సర్వీసులను ఎటపాక వరకు పొడిగించామని షేక్ షబ్నం పేర్కొన్నారు. ఈ సర్వీసులను పొడిగిస్తూ ఎన్‌క్లేవ్(ఏపీలో ప్రారంభమై మధ్యలో తెలంగాణ వచ్చి మళ్లీ ఆంధ్రా రూట్ రావడం) రూట్‌గా మార్చడం ద్వారా ఈ మార్గంలో ఉన్న కుక్కునూరు, వేలేరుపాడు గ్రామాల ప్రజలను స్త్రీ శక్తి పరిధిలోకి తీసుకొచ్చామన్నారు. అంతరాష్ట్ర సర్వీసైన అశ్వారావుపేట షటిల్ సర్వీసును జీరో టికెట్‌గా మార్పు చేశామన్నారు. ఈ మార్గంలోని ఏపీ గ్రామాల ప్రయాణిలు స్త్రీ శక్తి పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు.



# టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై చంద్రబాబు ఫైర్!

వివరాల్లోకి వెళితే, 'వార్ 2' సినిమా విడుదల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తెలుగు యువత నాయకుడు గుత్తా ధనుంజయ నాయుడుతో ఫోన్‌లో మాట్లాడిన ఆడియో సంభాషణ ఒకటి బయటకు వచ్చింది. లోకేశ్ గురించి మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదని, అనంతపురంలో సినిమా ప్రదర్శనకు వీల్లేదంటూ ఎమ్మెల్యే తీవ్రమైన భాషలో హెచ్చరించినట్లు ఆ ఆడియోలో ఉంది. ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ అంశం చంద్రబాబు దృష్టికి వెళ్లినట్టు తాజా పరిణామాల ద్వారా అర్థమవుతోంది. అనంతపురంతో పాటు ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ నియోజకవర్గాల ఎమ్మెల్యేల తీరుపై కూడా ఆయన అసహనంగా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నేతల వ్యక్తిగత చర్యల వల్ల పార్టీకి నష్టం వాటిల్లితే, ఆ భారాన్ని పార్టీ ఎందుకు మోయాలని ఆయన సూటిగా ప్రశ్నించినట్లు సమాచారం. ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

# ఈ దీపావళికి డబుల్ బోనస్: ప్రధాని మోదీ

సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను, వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. "ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది" అని మోదీ అన్నారు.ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో... కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ కొత్త విధానంలో సామాన్యులు వినియోగించే నిత్యావసరాలు, ఆరోగ్య సంబంధిత వస్తువులు, హస్తకళలు, ఇన్సూరెన్స్ వంటి వాటిపై 5 శాతం పన్ను ఉంటుంది. ఫ్రిజ్, టీవీ వంటి ఇతర తయారీ వస్తువులపై 18 శాతం పన్ను విధిస్తారు. అయితే, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాలు, పాన్ మసాలా వంటి లగ్జరీ, హానికర వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధానం యథాతథంగా కొనసాగుతుంది. ఈ ప్రతిపాదనపై చర్చించి ఆమోదం తెలిపేందుకు జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబరులో సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పన్నుల హేతుబద్ధీకరణ ద్వారా దేశంలో వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మార్పులు ప్రతి ఇంటికీ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తాయని, అలాగే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

# ఢిల్లీలో లోకేశ్

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి లోకేశ్ ఆదివారం రాత్రి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. సోమవారం ఆయన పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమవుతారు. సెమీకండక్టర్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినందుకు కేంద్ర ఐటీ-ఎలక్ట్రానిక్స్, రైల్వే శాఖల మంత్రి అశ్వినీ వైష?వ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురీ, షిప్పింగ్- జలరవాణా మంత్రి సర్బానంద్ సొనోవాల్, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో కూడా ఆయన భేటీ అవుతారు. పెండింగ్ ప్రాజెక్టులపై చర్చిస్తారు. రాష్ట్రప్రభుత్వం తరఫున వివిధ ప్రతిపాదనలను వారికి సమర్పిస్తారు. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు 21న ఢిల్లీ వెళ్లనున్నారు. 22న పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమవుతారు.

**స్వాతంత్ర్య పోరాటాన్ని జగన్ అవమానించారు: లోకేశ్** స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండాను ఎగురవేయకపోవడం జగన్ అహంకారానికి నిదర్శనమే కాకుండా స్వాతంత్ర్య పోరాటాన్ని అవమానించడం కూడా అని మంత్రి లోకేశ్ అన్నారు. దేశాన్ని అవమానించినందుకు ఆయన దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని 'ఎక్స్'లో డిమాండ్ చేశారు. 'వైఎస్ జగన్ ఇన్సల్ట్స్ నేషన్' అని ట్యాగ్ లైన్ పెట్టారు.

# త్వరలో కొత్త టీచర్లు

అలాగే, ట్రైబల్ వెలేర్ ఆశ్రమపాఠశాలల్లో 85 ఉపాధ్యాయ పోస్టులు ఉన్నాయి. ఇందులో ఎస్జీటీ -33, సోషల్ -5, బయాలజీ-12, ఫిజికల్ సైన్సు -10, గణితం -13, ఇంగ్లీషు -12 పోస్టులకు ఉన్నాయి. మొత్తం 543 పోస్టులకు 22,648 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో పురుషులు 9,653 మంది, మహిళలు 12,995 మంది ఉన్నారు. పురుషులు కంటే 3,342 మంది మహిళా అభ్యర్థులు ఎక్కువగా ఉన్నారు. రిజర్వేషన్ కేటగిరీల వారీగా పరిశీలిస్తే బీసీడీ నుంచి అ?త్యధికంగా 7,281 మంది దరఖాస్తు చేసుకోగా, బీసీసీ నుంచి కేవలం 35 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎటువంటి రిజర్వేషన్ లేనివారు 653 మంది, బీసీఏలో 5,210 మంది, బీసీబీ 2,737 మంది, బీసీఈలో 107 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు తరువాత ఎస్సీ కేటగిరీ -1లో 516 మంది, ఎస్సీ కేటగిరీ-2 నుంచి 666 మంది, ఎస్సీ కేటగిరీ -3 నుంచి 3,066 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్టీ విభాగం నుంచి 2,377 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 408 మంది, దివ్యాంగుల విభాగంలో దృష్టిలోపం గలవారు 128 మంది, వినికిడి లోపం ఉన్న వారు 32 మంది, శారీరక వైకల్యం ఉన్న వారు 441 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా ఈ ఏడాది జూన్ 2 నుంచి జూలై 7 వరకు డీఎస్సీ పరీక్షలు రాశారు. ఆగస్టు 15 నాటికి పరీక్ష ఫలితాలు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం నాలుగు రోజులు ముందే విడుదల చేసింది. టెట్ మార్కులను కొందరు అభ్యర్థులు తప్పులతడకలుగా పొందుపరిచారు. టెట్ మార్కులను సవరణ చేసి తుదిజాబితాను విద్యాశాఖ డీఎస్సీ -2025 వెబ్‌సైట్‌లో ఉంచింది. దీనిపై అభ్యంతరాలకు ఆదివారంతో గడువు ముగిసింది. సోమవారం తుది మార్కుల జాబితాను విడుదల చేసి, మంగళవారం నుంచి మెరిట్ జాబితా, అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన తదితర అంశాలపై విద్యాశాఖ దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది.

# అడ్రస్ లేని ఎంటెక్ అడ్మిషన్లు

రాష్ట్రంలో ఎంటెక్ అడ్మిషన్లు అడ్రస్ లేకుండా పోయాయి. షెడ్యూలు ప్రకారం ఈనెల 6న సీట్లు కేటాయించాల్సి ఉంది. అయితే కాలేజీల నుంచి విద్యార్థులకు సర్టిఫికెట్ల జారీలో ఉత్పన్నమైన సమస్యల కారణంగా ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఉన్నత విద్యామండలి ఈనెల 4న ప్రకటించింది. సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేస్తామని తెలిపింది. ఆ ప్రకటన జారీ చేసి రెండు వారాలు అవుతున్నా.. ఇప్పటి వరకు అది జరగలేదు. దీనిపై విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అసలు సీట్లు ఎప్పుడు కేటాయిస్తారో అర్థంకాక అయోమయంలో పడ్డారు. మరోవైపు సర్టిఫికెట్ల జారీ సమస్య కూడా పరిష్కారం కాలేదు. ప్రైవేటు కాలేజీలు, యూనివర్సిటీ కాలేజీలు ఫీజులు కట్టలేదంటూ బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల మంజూరును నిలిపివేశాయి. ఆరు క్వార్టర్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఆ మొత్తం చెల్లిస్తేనే.. సర్టిఫికెట్లు ఇస్తామంటూ కాలేజీలు తేల్చి చెబుతున్నాయి. యూనివర్సిటీ కాలేజీలు కూడా 'ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు' అంటూ తెగేసి చెబుతున్నాయి. దీంతో సొంతంగా డబ్బులు కట్టే స్తోమత లేని విద్యార్థులు ఎంటెక్‌లో చేరే అవకాశం కోల్పోతున్నారు. ఈ సమస్యపై ఈ నెల మొదటి వారంలో 'ఆంధ్రజ్యోతి' కథనాలు ప్రచురించింది. స్పందించిన ఉన్నత విద్యామండలి కౌన్సెలింగ్‌ను వాయిదా వేసి, సవరణ షెడ్యూలు జారీ చేస్తామని ప్రకటించింది.

**అప్పులు చేసి.. ఫీజులు కట్టి** మరోవైపు ప్రభుత్వమే ఫీజులను పెండింగ్‌లో పెట్టినందున బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని అధికారులు యూనివర్సిటీలను ఆదేశించారు. అయితే ఆ ఆదేశాలను వర్సిటీల అధికారులు లెక్కచేయడం లేదు. ఎవరు ఎన్ని చెప్పినా ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకోవాలని స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో అనేక మంది విద్యార్థులు అప్పులు చేసి మరీ ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తెచ్చుకుంటున్నారు. 2023-24 విద్యా సంవత్సరం వరకు ఫీజులను తల్లిదండ్రుల ఖాతాల్లో వేసే విధానం ఉంది. 2024-25 నుంచి కూటమి ప్రభుత్వం దాన్ని మార్చి... నేరుగా కాలేజీల ఖాతాల్లోకే ఫీజులు జమ చేసే విధానాన్ని ప్రవేశపెట్టింది. అయితే నాలుగులో కేవలం ఒక్కటే క్వార్టర్ ఫీజులు విడుదల చేసింది. ప్రభుత్వం తర్వాత ఫీజులను యూనివర్సిటీ కాలేజీల ఖాతాలకే విడుదల చేస్తుంది. అయినా సరే ఆ డబ్బు కూడా విద్యార్థులే కట్టాలని వర్సిటీలు పట్టుబడుతున్నాయి. దీంతో ప్రభుత్వం చేసిన తప్పునకు విద్యార్థులు శిక్ష అనుభవించాల్సిన పరిస్థితి వచ్చింది.

# నంద్యాల పట్టణ కేంద్రంలోని బైటిపేట,దేవనగర్ ప్రాంతాలలో ఏకకాలంలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్స్ 23 మోటార్ సైకిల్లు స్వాధీనం.





**శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు పోలీసులు అండగా ఉంటారనే భరోసా కల్పించేందుకు కార్డెన్ సర్చ్ ఆపరేషన్.**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.**

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎ ఎస్ పి జావళి ఆలోన్స్ ఐపీఎస్ సూచనలతో నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బైయటిపేట నందు మరియు నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ ఆధ్వర్యంలో దేవనగర్ నందు నేటి తెల్లవారుజామున ఏకకాలంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ?ంగా తనిఖీ చేశారు. అనంతరం అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించిన, నేరాలలో పాల్గొన్న ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో అనగా గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా, మట్కా, జూదం మొదలగు వాటికి సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. అనంతరం సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పిస్తూ సైబర్ క్రైమ్,రోడ్డు ప్రమాదాలు పై స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ,3 టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ , ఇతర సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యసాయి శతజయంతోత్సవాలలో భాగంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ పార్కు లోని ఆయుష్ యోగ సెంటర్లో గత వారం రోజులుగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే . అందులో భాగంగా ఈరోజు నంద్యాల రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో రక్త నిల్వల కొరకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . అలాగే ప్రతిభ వ ృద్ధాశ్రమం నందు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టామని యోగ మాస్టర్ ఆనంద్ గురూజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు దస్తగిరి పర్ల, నాగేశ్వరరావు కె ఎస్ ఆర్ ఆంజినేయులు, జెట్టి వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు . రక్తదాన శిబిరంలో దాదాపు 20 మందికి పైగా యోగ సభ్యులు సత్యసాయి భక్తులు రక్తదానం చేయడం జరిగింది .



# ఆర్టీసీ స్థలాన్ని "లులూ షాపింగ్ మాల్"కు కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ 137 ను రద్దు చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తాం. ఇ. యు.



**ఆర్టీసీ ఆస్తులు కాపాడుకొనేందుకు ఆర్టీసీలోని అన్ని సంఘాలు ఉద్యమంలో భాగస్వామ్యం కావాలి.**

**ప్రజా రవాణా సంస్థ(ఆర్టీసి) ఆస్తులు ప్రైవేటు వ్యాపార వేత్తలకు దారదత్తం చేస్తున్న చర్యలను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలి.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** విజయవాడ నగరం నడిబొడ్డున ఉన్న ఏపియస్ ఆర్టీసి గవర్నర్ పేట- 1%ఽ%2 డిపోలు మరియు పాత బస్సుస్టాండ్ కు సంబందించిన 4.15 ఎకరాల స్థలం విలువ సుమారు నాలుగు వందల కోట్ల రూపాయలు విలువ చేస్తుంది. ఈ స్థలాన్ని లులూ షాపింగ్ మాల్ కు ప్రభుత్వం కట్టబెట్టి దశబ్దాలుగా ప్రజలకు రవాణా సౌకర్యాలు అందిస్తూ అందుబాటులో ఉన్న రెండు డిపోలలోని 200 బస్సులను 1100 మంది ఉద్యోగులను ప్రజలకు దూరం చేస్తూ బడా వ్యాపారవేత్తలకు కు జి. జి.ఓ.యం.యస్. ఓ. నెం. 137 ద్వారా కట్ట బెట్టిన జి ఒ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆది వారం ఆర్.టి.సి ఎంప్లాయిస్ యూనియన్. జిల్లా కార్యదర్శి ఆర్.యస్.రావు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని నిశాంతి భవన్.. హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జోనక్ సహాయ కార్యదర్శి వి.దేవసహాయం మాట్లాడుతూ ఈ గవర్నర్ పేట డిపోలకు-1%ఽ%2 మరియు పాత బస్టాండ్ స్థలాన్ని 1959 లో అప్పటి ప్రభుత్వం నిర్దేశించిన ధర గజం రూ.16/- లతో సుమారు నాలుగు లక్షలు ఆరు వేల రూపాయలకు ఆర్టీసీ యాజమాన్యం కొనుగోలు చేసినది. ఈ స్థలాన్ని ఇప్పటి ప్రభుత్వ పెద్దలు ప్రైవేటు వ్యాపార వేత్తలుకు దారాతత్తం చేసేందుకు తీసుకున్న నిర?యాలు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్ అభివ ృద్ధి చేసే పనిలో బాగంలో "లూలూ షాపింగ్ మాల్" ను నగర శివారు ప్రాంతాలలో ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం అభివ ృద్ధి చెందుతుంది. అలా కాకుండా నగర నడిబొడ్డున నిరంతరం రద్దీగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్న పాత బస్సుస్టాండ్ కు అనుబంధంగా ఉన్న డిపోలలో ఉన్న బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య రేపు ఆగష్టు 15 మహిళకు ఉచిత బస్సు పథకం అమలుతో ఆ సంఖ్య రెట్టింపు అవ్వనుంది. ఇటువంటి తరుణంలో ఈ డిపోలను ఇక్కడనుండి తొలగించడంవల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని అన్నారు. కావున జి.ఓ నెం. 137 తక్షణమే వెనక్కు తీసుకోవాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలిపారు. గతంలోని ఈ ప్రభుత్వ పెద్దలే 2014 సంవత్సరంలో విజయవాడ సమీపంలో ఆర్టీసీ ట్రైనింగ్ కళాశాల స్థలం 29 ఎకరాలను హెచ్.ఇ.యల్ కంపెనీకి కట్ట బెట్టారు. అందుకు బదులుగా ప్రభుత్వం ఇస్తామన్న స్థలం ఇప్పటివరకు ఒక్క గజం కూడా ఇవ్వలేదని అంతే కాకుండా 2017లో ఇదే గవర్నర్ పేట- 1%ఽ%2 డిపోలు బఫర్ జోన్ కాలువ గట్టుపై ఉన్నాయని ఇంటర్ నేషనల్ పార్కుగా అభివ ృద్ధి చేస్తామని దీనిని అప్పట్లో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తే అప్పట్లో ఆర్టీసీలో ఉన్న అన్ని సంఘాలు కలిసి జేఏసిగా పోరాటం చేసి అడ్డుకున్నాయి. అని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అందరి ఉద్యోగులాగే ఆర్టీసీ ఉద్యోగులుగా కోరుకున్నాము. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన డి ఎ బకాయిలను చెలిస్తాము, 12 పి ఆర్ సి కమిషన్ వేస్తాము ఐ ఆర్ కూడా ఇస్తామన్న హామీల అమలు విషయంలో ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టాక పోవడంపై ఎంప్లాయిస్ యూనియన్గా తీవ్రముగా ఖండించారు. భవిష్యత్ అవసరాలను ద ృష్టిలో పెట్టుకొని ఆర్టీసీలో విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నాము. ఇప్పటికే అలిపిరి డిపోలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది, ఈ బస్సులను ప్రైయివేట్ ఆపరేటర్ల ద్వారా ప్రవేశపెడుతూ వారికీ ఆర్టీసీ డిపోలను అప్పచెప్పడాని రానున్న కాలంలో మరో 19 డిపోలలో ఇదే విధానం ప్రవేశ పెడుతూ ఆర్టీసీ డిపోలను, స్థలాలను ప్రెయివేట్ ఆపరేటర్లకు కట్టబెట్టాలనే ఆలోచనలను ఎంప్లాయిస్ యూనియన్ గా పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. సంస్థను ప్రైవేటీకరణ వైపు నడిపించే ఇటువంటి చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే సంస్థకు ఆర్ధిక సహాయం చేసి సంస్థే నేరుగా ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి నిర్వహించేవిధంగా చర్యలు చెప్పట్టాలని కోరారు. దశాబ్దాల చరిత్ర గలిగిన ఆర్టీసీని నిర్వీర్యం చేయాలని చూడడం చాలా బాధాకరమని ఇ.యు నాయకులు వి. దేవసహాయం అన్నారు. ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీని కాపాడు కొనేందుకు రాష్ట్ర నాయకత్వం నుండి ఏ పోరాటాలకు పిలుపు వచ్చినా సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో యూనియన్ నాయకులు జిల్లా కోశాధికారి డి.యన్.యస్.రాయుడు,జిల్లా ప్రచార కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు,డిపో అధ్యక్షులు కొండారెడ్డి,సహాయ కార్యదర్శి జి.యల్.రెడ్డి, సభ్యులు కాశీం,సుధాకర్ లు పాల్గొన్నారు .





# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.



# స్వామిత్ర రీ సర్వే ను ప్రారంభించిన ఇంచార్జ్ ఎంపీడీవో

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 17:** స్వామిత్ర రీసర్వే పనులను ఇన్చార్జి ఎంపీడీవో ఆదివారం బండి ఆత్మకూరులో ప్రారంభించారు. గ్రామ నెత్తములో ఉండబడినటువంటి ఇండ్లు ఖాళీ స్థలాలు అన్ని సర్వే చేసి కొలతలు వేసి ఇంటి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం జరుగుతుంది. సాధారణంగా గ్రామ నెత్తాలలో ఇంటికి సంబంధించిన పత్రాలు ఉండవు కాబట్టి ఇందులో సర్వే చేసి ఇల్లు కల్లాల తో పాటు ఖాళీ స్థలాలు పడిపోయిన ఇల్లు అన్నింటిని గ్రామనేత్యంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క స్థలాన్ని కొలవడం జరుగుతుంది. సంబంధిత యజమానికి ధ్రువీకరణ పత్రము సర్వే పూర్తి అయిన వెంటనే ఇవ్వడం జరుగుతుంది. దీని ప్రధాన ఉద్దేశ్యము రీ సర్వేలో భాగంగా పొలాలను వచ్చేసి సర్వేయర్లు ఇండ్లను వచ్చేసి ఇంజనీరింగ్ సహాయకులు కొలవడం జరుగుతుంది. బండి ఆత్మకూరు మండలంలో ప్రధానంగా భోజనం ఈర? పాడు కడమల కాలువ నారాయణపురం పార్నపల్లి పెద్దదేవలాపురం రామాపురం సంత చోట గ్రామాల యందు విశ్వామిత్ర సర్వే కార్యక్రమం జరుగుతుంది. బండి ఆత్మకూరులో నిర్వహించిన సర్వేలో ఇన్చార్జి ఎంపీడీవో రామక ృష? వేణి తో పాటు పంచాయతీ కార్యదర్శి అక్బర్ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామోత్సవంలో శ్రీకృష్ణుడు

## హరి భజనతో గ్రామోత్సవం వేడుకలు



**దొర్నిపాడు ఆగస్టు 17 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడుగ్రామంలో గత రెండు రోజులుగా శ్రీక ృష? జయంతి వేడుకలను గ్రామ యాదవ సంఘం సోదరులు, గ్రామ ప్రజల సహకారంతో పూజాది కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు, ఆదివారం శ్రీక ృష? విగ్రహ ప్రతిమను వాహనంలో ఏర్పాటు చేసి హరి భజన బ ృందంవారిచే గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ వేడుకల్లో కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని శ్రీక ృష? జయంతి వేడుకలను విజయవంతం చేశారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.

**కేసముద్రం, ఆగస్ట్ 17పల్లె వెలుగు ):** కేసముద్రం స్టేషన్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ జాన్ స్కూల్ 2008-2009, 2009-2010 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం సెయింట్ జాన్ స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ శ్రావణ్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదివిన స్నేహితుల మధ్య చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరికొకరు ఆప్యాయతంగా పలకరించున్నారు. ఈరోజు మేము ఒక స్థాయిలో ఉంటూ ఒక గుర్తింపును సాధించుటకు నాటి ఉపాధ్యాయుల బోధన, నేర్పిన క్రమశిక్షణ కారణమని విద్యార్థులు పాఠశాల అనుభవాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్, కొప్పుల శంకర్, పాశికంటి కుమార్, లాల్ బహుదూర్, నాజియా విద్యార్థులు చైతన్య, దూరతి, రాకేష్, శ్రవణ్, దీప్తి, సాయి, స్వప్న, సతీష్, శ్రీధర్, కార్తీక్, మావ్య తదితరులు పాల్గొన్నారు.

# విధి కుక్కలను నివారించండి మహాప్రభో.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** రాష్టం లో విధి కుక్కలసైర్యావిహారం చేస్తున్నాయి. దీనిమీద రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకువాలని ముస్లిం హక్కులపోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం డి యూనుస్ డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్క ఎన్జీవోస్ కుక్కలని చెప్పడం నేరమంటున్నారు. మరి అదే కుక్కలు మనుషులు మీద కరచి మనుషుల ప్రాణాలు తీస్తుంటే కుక్కల ప్రేమికులు ఎందుకు మాట్లాడడం లేదు అని అన్నారు. మనుషుల కంటే కుక్కలు ఎక్కువ పోయిన వాళ్లకి అటువంటప్పుడు కుక్కలను ఇంటికి తీసుకొని వెళ్ళి పెంచుకోవాలని సూచించారు . ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర సెక్రటరీ సయ్యద్ గులాబ్ మాట్లాడుతూ అధికారులు వెంటనే ద్రుష్టి సరించి కుక్కలకు వ్యాక్సిన్ ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. కర్నూలు జిల్లా గౌరవ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ కుక్కల నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని అధికారులను కోరడమైనది. ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు కరటే మాబాషా మాట్లాడుతూ నంద్యాల లో రెక్కి నిర్వహించడంతో కుక్కల బెడద ఎక్కువ ఉండటం తో రాష్ట్ర కమిటీని సంప్రదించి అధికారులకు కుక్కలబెడద పై చర్యలు తీసుకువాల్సిందిగా కోరడం జరిగింది.



# ఆదోని జిల్లా చంద్రబాబుతోనే సాధ్యం.

## ఫలించనున్న నూర్ భాయ్ ఆరేళ్ల పోరాటం.

**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 17** ఆదోని జిల్లా ఏర్పాటు అనేది గాలివాటంగా ఏర్పడుతున్నది కాదు,ఇది నా యొక్క ఆరేళ్ల పోరాట ఫలితము మరియు ముఖ్య మంత్రి చంద్రబాబు మా పోరాటమును గుర్తించడం వల్లనే ఏర్పాటవుతున్నదని విమర్శకులు గమనించాలని మనవి. ఆదోని జిల్లా కోసం పోరాటంలో మాకు అన్ని విధాల సహకరించి, మార్గదర్శనం చేసిన ఎంహెచ్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు యం.డి. ఫారుఖ్ షుబ్లీ ఆదోని ప్రజల తరఫున హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ఆరేళ్ల క్రితం ఆదోని జిల్లా సమితి ఏర్పాటు చేసి ఆదోని జిల్లాకు అనుకూలంగా ఉన్న నాయకులతో కలిసి పోరాటం చేయటం జరిగింది. అప్పట్లోనే ఆదోని ఆర్.డి ఓ.ఆదోని జిల్లా ఏర్పాటు డిమాండ్ చేస్తూ లేఖ ఇచ్చి ధర్నా కూడా చేయడం జరిగింది. ఆదోని జిల్లా ఏర్పాటు అవసరం గురించి విషయాలను సోషల్ మీడియా, వాల్ పోస్టర్లు మరియు ఫ్లెక్సీల ద్వారా ప్రజల్లోకి తీసుకుపోవడం జరిగింది. ఆదోని జిల్లాను వ్యతిరేకించిన ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి తో సహా కొందరు నాయకులు కూడా ఆదోని జిల్లా కావాలని స్వరం చెంచటం మేము సాధించిన ఘనత అని మనవి చేసుకుంటున్నాము. మేము ఎం హెచ్ పి ఎస్ తరఫున ఆదోని జిల్లా ఆకాంక్షను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి పత్రం పంపిన తర్వాత నేను వ్యక్తిగతంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కలిసి వినతిపత్రం ఇచ్చాను. అదేవిధంగా వివిధ శాఖల మంత్రులు, అధికారులకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను లేఖల ద్వారా ఆదోని జిల్లా ఆవశ్యకతను ఆదోని ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ఆదోని వెనకబాటుతనాన్ని గురించి మేము సవివరంగా తెలియడజేయడం వల్ల వారు వివిధ శాఖల నుండి నివేదికలు తెప్పించుకొని ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని దాదాపు నిర?యం తీసుకోవడం జరిగిందని విశ్వసనీయ సమాచారం. దీనిపై మాకు పట్టణ ప్రణాళిక విభాగం నుండి లేఖ కూడా వచ్చింది అని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము .ఖచ్చితంగా ఆదోని జిల్లా ఏర్పాటును ఎవ్వరూ ఆపలేరు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారానే ఆదోని జిల్లా ఏర్పాటు సాధ్యం అని మన చేసుకుంటున్నాము. ఆదోని జిల్లా ఏర్పాటయ్యి ఆదోని అన్ని విధాలుగా అభివ ృద్ధి చెందుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాము. ఇందుకోసం ప్రజలు జిల్లా ప్రక్రియ వేగవంతం కోవడానికి తమ వంతు క ృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.



తాము ఏ సంఘం లో ఉన్నా, లేకపోయినా సంఘముగా గాని వ్యక్తిగతంగా గాని సమీపంలో ఉన్న సచివాలయంలో, ఎమ్మార్వో , డివిజన్, జిల్లా కలెక్టర్ వివిధ కార్యాలయాలకు ప్రత్యక్షంగాని పరోక్షంగాని ఆదోని జిల్లా కావాలని లేఖ రాయాలని ఎంహెచ్పీఎస్ మరియు ఆదోని జిల్లా సమితి తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము. దీనివల్ల ప్రక్రియ మరింత వేగమవుతుందని ఆదోని జిల్లా ఏర్పాటు మరింత తొందరగా పూర్తవుతుందని తెలియజేసుకుంటున్నాను. జగన్మోహన్ రెడ్డి ఆదోని జిల్లా ఏర్పాటును పూర్తిగా వ్యతిరేకించడం వల్ల ఆదోని జిల్లా ఏర్పాటు కాలేదు. జగన్మోహన్ రెడ్డి కేవలం యం.పి. స్థానాలను జిల్లాలుగా మార్చి రాష్ట్రానికి అందునా ఆదోని ప్రాంతానికి తీరని ద్రోహం చేశాడు. జిల్లా ఇవ్వకపోగా వందలసంవత్సరాల చరిత్ర గలిగిన ఆదోనిని ఒక అటవీప్రాంతపు పౌరులు ఉండే ప్రాంతం అంటూ సంబోధించి అవమానించటం బాధాకరం. కానీ చంద్రబాబు నాయుడు అడుగు ముందుకు చేసి ఆదోని జిల్లా ఏర్పాటుకు సంకల్పించడం శుభ పరిణామం. ప్రజల ఆకాంక్షలను తెలుసుకొని నెరవేర్చడంలో ముందుంటారు కాబట్టి చంద్రబాబు విజనరీ అని పిలుస్తాము. ఆదోని జిల్లాను వ్యతిరేకించేవారు తెలుసుకోవలసింది ఏమిటంటే అదోని జిల్లా ఏర్పడితే ఆదోని జిల్లాకు ప్రత్యేకంగా కేంద్ర రాష్ట్రాల నుంచి విడివిడిగా నిధులు వస్తాయి. కాబట్టి మన ఆదోనికి అన్ని విధాల విద్య,వైద్యము, రోడ్లు,వ్యవసాయము, నీటిపారుదల, మంచినీటి సౌకర్యము, పర్యటక రంగముల అభివ ృద్ధి ఇలా అన్ని రకాలుగా ఆదోని అభివ ృద్ధి చెందేటందుకు పూర్తి అవకాశంఉంటుంది. ఆదోని యువతకు ఉపాధి అవకాశాల లభించేందుకు సంపూర?మైన అవకాశాలు ఏర్పడతాయి అనటంలో జిల్లా కేంద్రాలను చూస్తేనే తెలుస్తుంది. ఆదోనిలో పన్నులు కూడా జిల్లా కేంద్రం కంటే ఎక్కువ కాబట్టి ప్రత్యేకంగా పెంచవలసిన అవసరం ఉండదు. ఈ విషయాన్ని విమర్శకులు గ్రహించాలని ఎమ్.హెచ్.పి.ఎస్. తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆదోని జిల్లాను వ్యతిరేకించేవారు ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదురుకోక తప్పదు, అదేవిధంగా ఆదోని జిల్లాను వ్యతిరేకించేవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారని స్పష్టంచేస్తున్నాము. ఎవరెన్ని అడ్డంకులు స ృష్టించినా ఆదోని జిల్లాను సాధించి తీరుతామని ఈ సందరరేగా మనవి చేసుకుంటున్నాము.పూర్తిగా వెనుకపాటుతనం వల్ల ఆదోని ప్రాంత ప్రజలు గత 70 ఏళ్లుగా వంచన గురవుతున్నారు.ఇది గుర్తించలేని జగన్మోహన్ రెడ్డి ఆదోని జిల్లా ఏర్పాటు చేయకుండా ఆదోని ప్రజలకు తీరని ద్రోహం చేశారు. కానీ ప్రస్తుతం చంద్రబాబుముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలిస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వము ఖచ్చితంగా ఆదోని జిల్లా ఏర్పాటు చేస్తున్నారశడంలో ఎలాంటి సందేహం లేదు. కార్యక్రమంలో ఎంహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్,సమితి గ్రామీణ నాయకులు సద్దాం, హుస్సేన్, మరియు సలహాదారులు కుబేర స్వామి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ పి యు డబ్ల్యూ జె ఆధ్వర్యంలో అన్నదానం.

### ఆసుపత్రిలో పేద రోగులకు అన్నదానం అభినందనీయం.

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ .

**పల్లె వెలుగు నంద్యాల.** ఏపీడబ్ల్యూజే ఆవిరావే దినోత్సవం సందర్భంగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు అన్నదానం అభినందనీయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయుడబ్లుజె) వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా సర్వజన ఆసుపత్రిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె జిల్లా గౌరవాధ్యక్షులు మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు మధుబాబు, ఉస్మాన్ బాషా, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబు, సీనియర్ పాత్రికేయులు యం. వి. రమణారెడ్డిలతో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఫిరోజ్ మాట్లాడుతూ ఏపీయుడబ్లుజె ఆవిరావే దినోత్సవం జరుపుకోవడం అభినందనీయమని, జర్నలిస్టులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. 68 సంవత్సరాలు పూర్తి చేసుకుని 69వ వసంతంలోకి వెళుతున్న ఏపీయుడబ్లుజె సంఘానికి అభినందనలు తెలిపారు. ఎందరో సీనియర్ పాత్రికేయులు ఈ సంస్థలో ఉండడం వల్ల సంస్థ అభివ ృద్ధికి దోహదపడుతుందన్నారు. జర్నలిస్టులకు నంద్యాల ప్రాంతంలో ఇంటి స్థలాలిచ్చే విషయాన్ని మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ద ృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఎపియుడబ్లుజె నాయకులు మధు, చలం బాబు,



జనార్ధన్ రెడ్డి, ఉస్మాన్ బాషాలు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే సంస్థలో పనిచేయడం గర్వకారణమని, విలేకరుల అభివ ృద్ధికి తోడ్పాటు అందించే సంస్థ ఏపీడబ్ల్యూజే అని పేర్కొన్నారు. ఆగస్టు 17,1957 సంవత్సరంలో ఏపీయుడబ్లుజె ఆవిరవేంచిందని, అప్పటి నుండి ప్రతి ఏటా ఆవిరావే దినోత్సవం జరుపుకుంటున్నట్లు వివరించారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలిచ్చి ఇళ్ళను నిర్మించి ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు విద్యా సంస్థల్లో రాయితీలు ఇవ్వాలని తదితర సంక్షేమ పథకాల కోసం ఎపియుడబ్లుజె పోరాడుతుందని, అలాగే జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తేవాలని వారు ఈ సందరరేగా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఫిరోజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్లుజె నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం...

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా...

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆగస్టు 18 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు** అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు %వీవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.



## వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శిగా మధుసూదన్ రెడ్డి

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన కొండా మధుసూదన్ రెడ్డి వైయస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శిగా నియమితులయ్యారు. పార్టీ నమ్మకాన్ని నెరవేర్చేందుకు తన వంతు క ృషి చేస్తానని ఆయన తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డిలకు క ృతజ్ఞతలు చెప్పారు. వైయస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శిగా ఎన్నికైన కొండా మధుసూదన్ రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.



## మసీదుపురం ఎంపీపీ పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కల తొలగింపు

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం మసీదుపురం గ్రామంలో ఎంపీపీ పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. ఆదివారం టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ద ృష్టికి ఉపాధ్యాయులు ఈ సమస్యను తీసుకెళ్లారు.వెంటనే ఆయన స్పందించి పాఠశాల చైర్మన్ బాల నర్సి తెలపడంతో ఆయన దగ్గరుండి పరిసరాలు వెంటనే శుభ్రం చేయించారు.దీంతో ఉపాధ్యాయులు టిడిపి నేత నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ పోతులింగేశ్వర స్వామికి గంగాభిషేకం





**హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 17** గజ్జెహళ్లి రైతులు తుంగభద్ర నది నీటితో శ్రీ పోతలింగేశ్వర స్వామి అభిషేకం చేశారు. ముందుగా గ్రామం నుంచి పల్లకి ,కళాశాలతో, డొల్లులతో భజనలు చేస్తూ ఊరేగింపుగా గ్రామస్థులంతా కలిసి తుంగభద్ర నదీతీర ప్రాంతం సిరుగుప్ప తాలూకా కెంచనగుడ్డకు శనివారం వెళ్లారు. ఆదివారం అక్కడ నదిలో పుణ్యస్నానాల చేసి 101 శివలింగాలకు ప్రత్యేక పూజలు చేసి నిష్టతో పవిత్రమైన గంగా జలాన్ని గ్రామానికి తీసుకుని వచ్చి గ్రామ ఆరాధ్యదైవమైన శ్రీ పోతలింగేశ్వర స్వామి వారికి అభిషేకం చేసినట్లు అర్చకులు బసవ, పోతురాజు రామలింగా తెలిపారు. వర్షాలు కురిపించి, రైతులను ఆదుకోవాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఐకమత్యంగా పాల్గొన్నారు.

## ఆదోనిలో ఘనంగా ఏపీడబ్ల్యూజే ఆవిర్భావ వేడుకలు



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 17...** ఆదోనిలో ఎంపీడీవో కార్యాలయం నందు ఏపీడబ్ల్యూజే ఆవిరావే దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి కర్నూలు జిల్లా ఏపీడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు దేవదాస్, వీరేష్ నాయుడు, హుసేని, మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహేష్ యాదవ్ ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఆదోనిలో ఉండే విలేకరులందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు అలాగే ఏ ఒక్క విలేఖరికి ఈ ఆపద వచ్చిన అందరూ కలిసిమెలిసిగా ఉండాలి అన్నారు అలాగే ఆదోని విలేకరుల సమస్యలను ప్రెస్ క్లబ్, ఇంటి స్థలాలు మరియు ఇతర అంశాలను పరిగణలో తీసుకొని వాటిని సాధించుకోవాలని వారన్నారు అలాగే మొట్టమొదటిసారిగా ఏబిడబ్ల్యూజే ఏర్పాటైనప్పుడు 37 మంది తో ప్రారంభమై ఇప్పుడు వేలమంది విలేకరులతో ఏపీడబ్ల్యూజే ఒక బలమైన యూనియన్ గా ఏర్పడిందన్నారు ఈ కార్యక్రమంలో విలేకరులు ప్రకాష్, పి సురేష్, రాము, వెంకటేష్, సురేంద్ర, చార్లెస్, రంగన్న, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణ భగవాను ఊరేగింపు కార్యక్రమం దిగ్విజయం





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రేమదూరు కల్లూరు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంన రేమదూరు లో శ్రీ క ృష? భగవానుడు ఊరు ఎరిగింపు కార్యక్రమం దిగ్విజయం, నేటితో క ృషా?ష్టమి వేడుకలు ముగిశాయి త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రేమదూరు కల్లూరు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంన శ్రీ క ృష?డి ప్రతిమ ను శ్రీ క ృష? జన్మాష్టమి రోజు ఆగస్టు 16 న శనివారం నాడు కల్లూరు మండలం లోని రేమదూరు గ్రామం లోని పాత పంచాయితీ ఆఫీస్ వద్ద వేదిక నిర్మించి , కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు , భగవద్గీత శ్లోక పారాయణం చేసి 2 వ రోజు ఆగస్టు 17 న ఈ రోజు అనగా ఆదివారం శ్రీక ృష? ప్రతిమ ఊరేగింపు పల్లకి పాత పంచాయతీ ఆఫీస్ దగ్గర నుంచి కొత్త పంచాయతీ ఆఫీస్ వరకు వెళ్లడం తిరిగి అదే రూట్ లో పాత పంచాయితీ ఆఫీస్ లోని కృష? కొలువు వరకు కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది . నేటి ఊరేగింపు తో క ృషా?ష్టమి వేడుకలు ముగిశాయి. కార్యక్రమం లో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- రేమదూరు కల్లూరు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఓబులేసు, పురుషోత్తం రెడ్డి, శేషయ్య, గంగన్న ,సుధాకర్, ఓబులేసు, చైతన్య, శివ, నాగ సుంకన్న, నరసింహ, మద్దిలేటి, లత, లక్ష్మి, సునీత, పద్మావతి, అనిత పాల్గొన్నారు..

## రేపు నగరపాలకలో 'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు %ట్ట్రజూం://వీవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ% నందు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## అవార్డు గ్రహీత నరసప్పకు ఘన సన్మానం

### అంకితభావం... చిత్తశుద్ధితో ఉత్తమ సేవా అవార్డు పొందిన సబ్ జైల్ వార్డర్ నరసప్ప

### ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 17** ఆదోని సబ్ జైల్లో వార్డెర్ గా విధులు నిర్వహిస్తున్న నరసప్ప తన యొక్క విధుల పట్ల చిత్తశుద్ధి ... అంకితభావంతోనే జిల్లా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నాడని ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, నోబుల్ ఒకేషనల్ కళాశాల కరస్పాండెంట్ సంగటి దేవదానం, ఎమ్మార్పీఎస్ ఎనిమిదో వార్డు ఇన్చార్జి మైత్రి కాంత్ రాజ్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కర్నూల్లో మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ చేతులమీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్న ఆదోని సబ్ జైలు వార్డెర్ నరసప్పను స్థానిక అరుంజ్యోతి నగర్ లో ఎనిమిదవ వార్డు ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మైత్రి కాంతరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం అరుణ్ జ్యోతి నగర్ లో ఏర్పాటు చేసినటువంటి జైలు వార్డర్ నరసప్ప సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నోబుల్ కళాశాల కరస్పాండెంట్ సంగటి దేవదానం, ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సాధారణంగా మ ృదుస్వభావి స్నేహశీలత కలిగిన నరసప్ప అటు విధుల లోను , ఇటు బయట వ్యక్తులతోనూ మంచి మాట తీరును కలిగి స్నేహపూర్వకంగా ఉండే వ్యక్తి అని తెలిపారు. విధుల పట్ల నిబద్ధత కలిగి అంకితభావంతో వ్యవహరిస్తూ సమయపాలన పాటిస్తూ తోటి సిబ్బందితో , జైలు ఖైదీలతో మంచిగా ఉండే నరసప్పను జిల్లా మంత్రివర్యులు అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారులు ఉత్తమ సేవా అవార్డు అందించి ప్రశంసించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇదేవిధంగా ప్రజలందరి మన్ననలు పొందుతూ తన ఉద్యోగ జీవితంలో ప్రమోషన్లు పొంది మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్ జ్యోతి కాలనీవాసులు ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్ పి జిల్లా నాయకులు హనుమంతు, వీరేష్ , సాంబ గల్ బాలన్న మండల నాయకులు బండారి గిడ్డయ్య, గుమ్మల బాలస్వామి, ఆదోని పట్టణ కోకన్వీనర్ దత్తు, నరసింహులు,ఎనిమిదో వార్డు జ్యోతి నగర్ శాఖ నాయకులు మైత్రి కాంతా రాజు,జగ్గుల వెంకటేష్ ఉల్లిద్ర వెంకటేష్, జగ్గుల చిన్న నరసన్న, శాంత్ రాజు, బండారి ప్రకాష్,ఉలిద్ర శివ,ఈశ్వర్,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు





**ఆకట్టుకొన్న చిన్నారుల వేషధారణ..**
**కన్నుల విందుగా ఉట్టి కొట్టే కార్యక్రమం..**
**కృష్ణుడు బోధించిన భగవద్గీత మానవ జీవనానికి దిశ నిర్దేశం**
**హరే శ్రీనివాస భజన మండలి**

హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 17 ప్రపంచ సకల జీవ హితువు కోరేది భగవద్గీతేనని హరే శ్రీనివాస భజన మండలి సభ్యులు అన్నారు. శ్రీ క ృష? జన్మాష్టమి వేడుకలు మండలంలోని గజ్జహల్లి గ్రామంలో ఆదివారం 2వ రోజు హరే శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలతో పాటు యుగధర్మమైన హరినామ సంకీర్తన, పంచామ ృత మహా సంఖ్యాభిషేకం నిర్వహించారు. విశేష హారతులు, ప్రవచనాలు, కీర్తనలతో పాటు పిండివంటలతో భోగా అర్పించారు. అనంతర సాంస ృతిక ప్రదర్శనలో చిన్నారులు శ్రీక ృష? వేషధారణ, బ ృందావనం, రాధాక ృష?ల ఊరేగింపు ఉత్సవంతోపాటు ఉట్టి మహోత్సవం నిర్వహించారు. ఈ సందరరేగా బాలబాలికలు చిన్ని క ృష?డు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. క ృష?డు బోధించిన భగవద్గీత మానవ జీవనానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. రాధాక ృష?ల జీవిత చరిత్రను హరే శ్రీనివాస భజన మండలి సభ్యులు గ్రామస్తులకు భజన రూపంలో వివరించి అవగాహన కల్పించారు. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా, పాటలు అందరినీ అలరించాయి.





# అంబరాన్నంటిన అన్నదాతల సంబరాలు







**అన్నదాత సుఖీభవ పథకంతో రైతులు చంద్రబాబుకు ట్రాక్టర్లతో కృతజ్ఞతా ర్యాలీ.**
**ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు.**
**మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో 500 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ.**

ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 17 ఆదోని పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అల్లా శ్రీనివాస యాదవ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్, ఆదోని నియోజకవర్గం పరిశీలకులు సుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి, ఆదోని టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొంక మీనాక్షి నాయుడు మరియు జనసేన నియోజకవర్గ ఇన్చార్జి నాయకర్ మల్లప్ప ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రైతులు కృతజ్ఞత తెలుపుతూ ఆదోని పట్టణంలో ఆర్ట్స్ కాలేజ్ నుండి శ్రీనివాస భవన్ వరకు రైతన్నలతో భారీ ఎత్తున 500 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఆదోని ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా మొదటి విడుదల ప్రతి రైతుకు 7000 రూపాయలు చొప్పున మండలంలోని 1872 మంది రైతుల ఖాతాల్లోకి 12 కోట్ల 32 లక్షల రూపాయలు జమ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. రైతుల పాలిట పక్షపాతి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రం లో రాష్ట్ర కురవ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, భూపాల్ చౌదరి,

మాజీ ఇంచార్జ్ గుడిసె క ృష?మ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, రామస్వామి, మారుతి నాయుడు, రంగస్వామి నాయుడు, వెంకటేష్ చౌదరి, మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాఘవేంద్ర మరియు మండలంలోని రైతు బాంధవులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డుపై గుంతల్లో ఇరుక్కుపోయిన ఆర్టీసీ బస్సు

సి బెలగల్ పల్లె వెలుగు ఆగస్టు 17 రోడ్లపై గుంతలు ప్రయాణికులను ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. అధికారులు వచ్చి చూసిపోవడం తప్ప వాటిని మరమత్తు మాత్రం చేయించటం లేదు. ఆ గుంతల్లో ఎన్నో వాహనాలు ఇరక్కపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా సి బెళగల్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మిగనూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రోడ్డుపై గుంతలో ఇరుక్కుపోయింది. స్థానికులు ప్రయాణికులు బస్సును అతి కష్టం మీద బయటకు తీశారు. అధ్వానంగా ఉన్న రహదారుల్లో నిత్యం ఇలాంటి ఘటనలే జరుగుతున్నాయని స్థానికులు వాపోయారు. వాహనప్రమాదాలు తరచూజరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు తక్షణం రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.




## గజల్ శ్రీనివాసుచే నంద్యాల కవి సత్కారం

నంద్యాల . ఆగస్ట్ 17 . పల్లె వెలుగు :విజయవాడ కేంద్రంగా విశ్వ సాహితీ కళావేదిక ఆవిష్కార సభలో పాల్గొని కవిత గానంలో చేసినందుకు నంద్యాలకు చెందిన కొప్పుల ప్రసాద్ ను గజల్ శ్రీనివాస్ గారు సత్కరించడం జరిగింది. సాహితీ సభ ప్రారంభకులు డాక్టర్ పూర?చందు విశ్వ సాహితీ కళావేదిక చైర్మన్ కొల్లి రమావతి పాల్గొన్నారు. అనంతరం రచయిత కొప్పుల ప్రసాద్ ను న్యూక్లియస్ కళాశాలల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి , తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాస రెడ్డి కవి నరేంద్ర, కళారాధన కార్యదర్శి డాక్టర్ రవి క ృష?, అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్ కవులు కళాకారులు అభినందనలు తెలిపారు.



# ఘనంగా 69 వ ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం







గూడూరు పల్లెవెలుగు ఆగస్టు17 జెండావిష్కరణలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఏపీయూడబ్ల్యూజే డిమాండ్ చేసింది. ఆదివారం గూడూరు పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిరావే దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ఏపీయూడబ్ల్యూజే నాయకులు జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందరరేగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని సమావేశంలో పేర్కొన్నారు. జర్నలిస్టులందరకు అక్రిడేషన్లు, ఇంటి స్థలాలతోపాటు కొత్త ఇల్లును కూడా నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్ బీమా, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించి జర్నలిస్టులకు భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఐక్యతతో పోరాటాలు సాగించి హక్కులను సాధించుకోవాలని సమావేశంలో పలువురు పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆవిరావేం సందరరేగా సీనియర్ జర్నలిస్టు కు సన్మానం చేసి ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లను జర్నలిస్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే స్టేట్ మెంబర్ జీ ఉరుకుందు, గౌరవ సలహాదారులు శ్రీనివాస నాయుడు, తాలూకా సెక్రెటరీ సాక్షి శ్రీనివాసులు, కార్యదర్శులు కిరణ్ కుమార్, దౌలత్ ఖాన్, ప్రభాకరు, లక్ష్మన్న, శరత్, అబ్దుల్లా, అబ్దుల్ లతీఫ్, మహబూబ్ బాషా, షేక్షావలి, ఇస్మాయిల్, మిన్నెల, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి



సి బెలగల్ పల్లెవెలుగు ఆగస్టు 17 సి బెళగల్ మండల ప్రజలు ప్రజా సమస్య పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని సి బెలగల్ మండల తాసిల్దార్ వెంకటలక్ష్మి ప్రకటన ద్వారా తెలిపారు ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాలలో అధికారుల ఆధ్వర్యంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలను స్వీకరించి పరిష్కరించేదరు కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ వెంకటలక్ష్మి సూచించారు

## కాడెద్దుల తో సహా, మరణించిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం.



రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలం, ఆలమూరు గ్రామంలోని శీల బోయిన చెరువులో ప్రమాదవశాత్తు కాడి ఎద్దులతో సహా గోవిందెన్నె హుస్సేన్ భాష అనే రైతు పడిపోయి ఊపిరాడక శనివారం మరణించారు. మరణించిన హుస్సేన్ భాష పేద రైతు. తనకున్న కొద్దిపాటి భూమితో పాటు తనకున్న ఎద్దులతో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు.ప్రమాదవశాత్తు సుమారు లక్షన్నర రూపాయలు విలువ చేసే ఎద్దులు చనిపోవడం, కుటుంబ యజమాని చనిపోవడంతో వారి భార్య పర్వీన్ మరియు ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడింది. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చనిపోయిన పేద రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని , అందుకు వారి కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రుద్రవరం మండలం కమిటీ అధ్యక్షుడు గురెడ్డి, ప్రధాన కార్యదర్శి యాతం కేశాలు, ఉపాధ్యక్ష , సహాయ కార్యదర్శులు సిహెచ్ హుస్సేన్ భాష, హరి నారాయణ, నరసింహా గౌడ్ లు ప్రభుత్వాన్ని కోరారు.

## విలేకరిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..!!


### మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బిర్రు విక్రమ్ కుమార్



జమ్మలమడుగు ఆగస్టు 17 పల్లె వెలుగు రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి మండలం రాచంవాండ్ల పల్లెకు చెందిన వల్లెపు శ్రీరాములు అనే విలేకరిపై దాడి చేసిన వైసీపీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు బిర్రు విక్రమ్ కుమార్ డిమాండ్ చేశారు. విలేకరులను బెదిరించడం హేయమైన చర్య అని వెంటనే అటువంటి వారిని గుర్తించి జర్నలిస్టు విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. బిర్రు విక్రమ్ కుమార్ మాట్లాడుతూ...సమాజాభివ ృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ, నిత్యం ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరువేసే ప్రయత్నంలో ఒక వారధి లాగా పనిచేస్తున్న జర్నలిస్టులను కొంతమంది ఛీడ పురుగుల్లాగా మారి వారిని బెదిరిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని వారు వపోయారు.విలేకరులుగా సమాజం పట్ల ముందుంటారు. ఈ తరుణంలో ఇటువంటి బెదిరింపు, దాడుల ధోరణిలు సరైన పద్ధతి కాదని ,వెంటనే జిల్లా ఎస్పీ, కలెక్టర్ జర్నలిస్టులకు భరోసా కల్పించి, బెదిరిస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని మాల మహానాడు డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు ఆవుల వినయ్, మాల మహానాడు నాయకులు జీడి డేవిడ్, కుంద ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు ఆగస్టు 17 పల్లె వెలుగు కోవెలకుంట్ల రోడ్డు జమ్మలమడుగు శ్రీ రంగనాథ స్వామి కళ్యాణమండపం నందు శంకరాపురం గ్రామ వాస్తవ్యులు శ్రీ ధనిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి కుమారుని వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి ,సి.వి సురేష్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# కోసిగిలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, గర్భిణీలకు, రోగులకు పాలు, పండ్లు, బెడ్లు పంపిణీ**

**ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ నాయకులు సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయం: కోసిగి ఎస్సై హనుమంత రెడ్డి**

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాం: ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమేష్**

**కోసిగిలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69 వ ఆవిర్భా దినోత్సవ వేడుకలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) 69 వ ఆవిరావే దినోత్సవాన్ని పురస్కరించుకొని కోసిగి మండల కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమేష్ ఆధ్వర్యంలో కోసిగిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు, గర్భిణీలు, రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి కేక్ కట్ చేసి ఆవిరావే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరామ్,కోసిగి మండల గౌరవ అధ్యక్షులు గడ్డం ఈరన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆదివారం కోసిగిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిరావే దినోత్సవ వేడుకలకు కోసిగి ఎస్సై హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గర్భిణీలు ,బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు , పాలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎస్సై హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ నాకుతెలిసి ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతున్న యూనియన్ ఏపీయూడబ్ల్యూజే సంఘమే బలంగా కనిపిస్తోందని రాష్ట్రంలోనూ, జిల్లాలలోనూ కోసిగి మండలంలో కూడా యూనియన్ బలంగా ఉందన్నారు. అలాగే మారుమూల గ్రామంలో ఏమి జరిగిన ప్రపంచానికి తెలియజేసే వారే జర్నలిస్టులని ఆయన అన్నారు.ఉద్యోగులు జీతాలు తీసుకొని పనిచేస్తారని జర్నలిస్టులు జీతభత్యాలు సంస్థలు ఇవ్వకున్నా కూడా ప్రజల కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం జర్నలిస్టులు పోరాడుతున్నారన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన 10 ఏళ్ల తర్వాత మొదటగా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ఆవిర్భవించిందని దేశంలో ఐజేయు (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్) అనుబంధంగా పనిచేస్తున్న యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని ఆయన అన్నారు. ఈరోజు రాష్ట్రంలో జర్నలిస్టులకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి పోరాడేది ఏపీయూడబ్ల్యూజే అలాగే జర్నలిస్టులకు ప్రభుత్వం అక్రిడేషన్లను త్వరగా మంజూరు చేసి ,జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ బడులలో ఉచిత విద్య, జర్నలిస్టులకు ప్రభుత్వమే వేతనాలు అందించాలని, అలాగే జర్నలిస్టులకు బీమా పథకం హెల్త్ ఇన్సూరెన్స్ మరియు ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సరస్వతి, ఆసుపత్రి సిబ్బంది మరియు ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు ప్రవీణ్ కుమార్, సతీష్, మహమ్మద్, రంగస్వామి, లక్ష్మన్న, మహమ్మద్ యూసుఫ్, ఉమామహేశ్వరరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం ఆర్ ఎస్ గాజులపల్లె గ్రామం రైల్వేగేటు సమీపంలోని రైలుపట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం గ్రామస్థుల వివరాల మేరకు.. సుమారు 30-32 సంవత్సరాల వయసు ఉండి మెడలో ఎర్రరంగు తాయత్తుతో, నలుపురంగు టీషర్టును ధరించి తెలుపు, రోజ్ కలర్ గళ్లున్న టవల్తో ఉన్న గుర్తుతెలియని వ్యక్తి రైలుపట్టాల ప్రక్కనున్న కాలువలో చనిపోయి పడి ఉన్నారని తెలిపారు. తలలో కొంతభాగం రైలుపట్టాల మధ్యన పడి ఉండటాన్ని గుర్తించామన్నారు. వెంటనే నంద్యాల రైల్వే పోలీసులకు తెలుపగా, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ తోపాటు మరో ఇద్దరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.ఎవరికైనా ఈ మృతదేహం గురించి తెలిస్తే సమాచారం అందజేయాలని కోరారు.

## నేడు మైలవరం మండల సర్వసభ్య సమావేశం



మైలవరం ఆగస్టు 17 పల్లె వెలుగు మైలవరం మండల సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్ర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో త్రాగునీరు, విద్య,వైద్యం గృహనిర్మాణం, వ్యవసాయం, వెలుగు, తదితర అంశాలపై చర్చ జరుగుతుందని ఆయన తెలిపారు. సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొనాలని తెలిపారు.

## డేంజర్...డేంజర్... ఆర్ అండ్ బి రోడ్లే ... యమా డేంజర్......!!!

**జమ్మలమడుగు మరియు తాడిపత్రి రోడ్డు ప్రధాన రహదారిలో వద్దిరాల వద్ద భారీ గుంతలు**

**పట్టించుకోని రోడ్డు రవాణా శాఖ అధికారులు**



మైలవరం ఆగస్టు 17 పల్లె వెలుగు మండల పరిధిలోని వద్దిరాల గ్రామంలో బ్రాందీ షాప్ పక్కనే భారీ గొయ్యి పడింది. రోజులు గడుస్తున్న పట్టించుకునే నాథుడు లేడు. దానికి మరమ్మతులైనా చేయక రోజురోజుకూ గోతిపెద్దవుతూ వాహనదారులపాలిట ప్రమాదకరంగా మారుతోంది. రాత్రిపూట వచ్చే వారి ప్రాణాలకు ముప్పుగా పరిణమించింది. ఇప్పటికే ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి, పలుమార్లు ద్విచక్రవాహనదారులు ఇక్కడ పడిపోయి గాయపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గొయ్యిని మరమ్మత్తులు చేయాలని స్థానికులు,వాహన చోదకులు మరియు ఐజ. యేసు దాస్ కోరుతున్నారు.

# "రోడ్డు చిత్తడి- బురద పచ్చడి"





**బస్టాండ్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు రోడ్డు**

**హొళగుంద సబ్ ఇన్స్ పేక్టర్ శ్రీ దిలీప్ కుమార్ గురుజాల గారి ఆధ్వర్యంలో ఆదర్శవంత కార్యక్రమం**

**-హొళగుంద మండలంలో కేవలం తమ డ్యూటీలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను భుజాన మోసిన పోలీసు శాఖ-**

హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 17 హొళగుందలో స్థానిక బస్టాండు నుండి వాల్మీకి సర్కిల్ వరకు చినుకులు పడిన ప్రతిసారి రోడ్డు మొత్తం బురదమయమై వాహనదారులు, విద్యార్థులు, రైతులు మరియు సమస్త ప్రజలు వాహనాలపై లేదా చివరకు కాలినడకన వెళ్ళాలన్నా బురద భయంతో పాటుగా ఎక్కడ-ఎప్పుడు-ఎలా జారి పడతామోననే గుబులుతోనే రోడ్డును దాటేవారు కాగా ఈ సమస్యకు హొళగుంద పోలీసు శాఖ సబ్ ఇన్స్ పేక్టర్ శ్రీ దిలీప్ కుమార్ గురజాల గారి ఆధ్వర్యంలో ట్రాక్టరు, జేసిబి సోదరులు మరియు ప్రజా నాయకుడు శ్రీ తోక వెంకటేష్ గార్ల సౌజన్యంతో ఆదివారం నాడు స్థానిక బస్టాండ్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు స్వఛ్ఛరేద సంకల్పంతో దాదాపు 150 ట్రిప్పులు గ్రావెల్ వేసి గుంతల పూడ్చివేత కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతిరోజు మండల ప్రజల సమస్యల పరిష్కారం మరియు శాంతి భద్రతల పరిరక్షణలలో తీరిక లేకుండా తలమునకలైన పోలీసు సిబ్బంది అలసి సొలసిపోక ఊరి విషయం మనకెందుకులే అని కాకుండా మన ఊరి సమస్య మనమెందుకు తీర్చాకూడదు అంటూ సమస్యపై స్పందించి ముందడుగు వేసిన హొళగుంద సబ్ ఇన్స్ పేక్టర్ శ్రీ దిలీప్ కుమార్ గురజాల, పోలీసు సిబ్బంది మరియు ట్రాక్టరు, జేసిబి సోదరులకు హొళగుంద మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తోక వెంకటేష్, అబ్దుల్ సుభాన్, తోక తిరుమల, ఖాదర్ బాషా, వలి బాషా, గిరి, తుంబళం సిద్దప్ప, బుడ్డన్న, ట్రాక్టరు, జేసిబి సోదరులు తదితరులు స్వఛ్ఛరేదంగా పాల్గొని సేవలను అందించారు.

## కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ సేవలు అభినందనీయం..

**రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. కర్నూలు నగరంలోని ఈడెన్ గార్డెన్స్‌లో కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సపోర్టర్స్ మీట్ కార్యక్రమంలో ఆయన గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సొసైటీ తరుపున ముస్లిం మైనారిటీలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ రుణాలు చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రుణ గ్రహీతలు తమ వ్యాపారాభివృద్ధితో పాటు పిల్లల చదువు, నైపుణ్యాభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. అప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. సొసైటీ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు.

రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని కొండ మాయపల్లె గ్రామానికి చెందిన దళితులను దాడి చేసి కులం పేరుతో దూషించినందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. ఆదివారము ఆయన మాట్లాడుతూ కొండ మాయ పల్లె గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ కులానికి చెందిన మల్లెల చిన్న ఓబులేసు తండ్రి నడిపి పాములేటి అనే వ్యక్తి తన పొలంలో ఈనెల 12.08.2025 వ తేదీ మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో తాను, తన తల్లి లక్ష్మమ్మ ఇద్దరు పని చేసుకుంటూ ఉండగా తన పొలం పక్కనే ఉన్న సాలే కులానికి చెందిన వాసగిరి చిన్న జంబులయ్య ,వాసగిరి జయకుమార్,సాలె రవికుమార్, గడ్డం మద్దిలేటి, గడ్డం మనికంట మరియు ఇంకా కొంతమంది వ్యక్తులు పని చేసుకుంటూ ఉండి ఫిర్యాది మరియు అతని అమ్మ పై వ్యక్తుల పనికి ఎక్కడ అడ్డం పడతారో అని ఫిర్యాదుని మరియు ఫిర్యాదు అమ్మను కాళ్లతో చేతులతో తన్ని కులం పేరుతో తిట్టి వెంటనే తెచ్చుకున్న గొడ్డళ్లు కత్తులతో దాడి చేసినారని ఈ దాడిలో కుడి కన్నుపై మరియు ఎడమ చెవి కింద గాయాలైనాయిని ఫిర్యాదు చేయడమైనది పై ఫిర్యాదు మేరకు రుద్రవరం పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# చిన్నారికి తప్పిన ప్రాణాపాయం.

# అద్దాలు పగులగొట్టి రక్షించిన పోలీస్ .



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రానికి కరా?టక రాష్ట్రం బీజాపూర్ ప్రాంతానికి చెందిన రాజు కుటుంబ సభ్యులతో కారులో దైవ దర్శనర్థమై ఆదివారం మహానందికి వచ్చారు. క్షేత్రంలోని నంది సర్కిల్ వద్ద వారు కారును ఆపారు.ఏడాదిన్నర వయసున్న చిన్నారి నిద్రిస్తోంది. తన చిన్నారిని భర్త తీసుకువస్తాడని భార్య దర్శనానికి వెళ్లింది. భర్త రాజు మాత్రం మూత్రవిసర్జనకు వెళ్లుతూ చిన్నారిని భార్య తీసుకెళ్లుతుందని అనుకొని ఆయన కూడా వారి వెనుకాల చూసుకుంటూ వెళ్లాడు.చిన్నారి కారులోనే ఉండిపోయింది కారు అద్దాలన్నీ లాక్ పడిపోవడంతో చిన్నారికి ఊపిరాడక, చెమటలుపోసి నిద్రలేచి ఏడుస్తోంది. ఈ ఏడ్పును మహానందిలోని స్థానికులు కారులో నుంచి కనబడుతున్న చిన్నారిని గమనించి దేవస్థానం సమాచార కేంద్రంలోని రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వర్, ఆలయ తాత్కాలిక ఉద్యోగి నాగార్జునరెడ్డిలకు తెలిపారు. వారు అక్కడికి వచ్చి చూసే సమయానికి సమీపంలోని పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శేఖర్ ఎవరికో దర్శనం చేయించేందుకు వెళుతున్నారు. కారులో పాప చిక్కుకున్న విషయాన్ని తెలుపగా ఆయన అక్కడి పరిసరాలు గమనించారు.



వెంటనే మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డికి సమాచారం అందజేసి రాయితో కారు అద్దాలను పగులగొట్టి చిన్నారిని బయటకు తీశారు. దేవస్థానం మైకుల ద్వారా తెలిపారు. చిన్నారిని కాపాడిన కొన్ని నిమిషాల తర్వాత వచ్చారు.తల్లి రోధిస్తూ పాపను గుండెలకు హత్తుకొని కుదుటపడింది. దేవస్థానం ఉద్యోగులు, పోలీస్ కానిస్టేబుల్ నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాప తల్లిదండ్రులను మందలించి, చిన్నారులపట్ల జాగ్రత్తలు తెలిపారు. చిన్నారిని కాపాడిన పోలీస్ శేఖర్ తోపాటు దేవ స్థానం ఉద్యోగులు ఈశ్వర్, నాగార్జున రెడ్డిలను భక్తులు, స్థానికులు అభినందనలు తెలిపారు.



## గ్రామాల వారీగా పింఛన్ల రద్దు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 17 : బండి ఆత్మకూరు మండలంలో బుద్ధిమాంద్యం వికలాంగులకు సంబంధించి గ్రామాల వారిగా రద్దయిన పెన్షన్ల జాబితాను అధికారులు ఆదివారం రాత్రి ప్రకటించారు. అయ్యవారి కోడూరులో 10, బి కోడూరులో ఏడు, బండి ఆత్మకూరు ఒకటిలో 18, బండి ఆత్మకూరు రెండు లో 15, భోజనం పడమటూరు గ్రామాలు కలిపి 10, చిన్నదేవలాపురంలో ఏడు, ఈర్నపాడులో ఐదు, జీలింగాపురంలో 18, కడమల కాలువ, వెంగళ్రెడ్డిపేట గ్రామాలలో 18 నారాయణపురం,%జ%జిసి పాలెం లో ఆరు,పార్నపల్లె కాకునూరులో 12, పెద్దదేవలాపురంలో ఐదు, సంత జూటూరులో 9, సింగవరం,రామాపురం గ్రామాల్లో 16, ఎర్రగుంట్లలో20 చొప్పున మొత్తం మండలంలో 176 పెన్షన్లు రద్దు అయ్యాయి.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం





- ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు
- జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కలెక్టర్ రంజిత్ భాషా
- కీర్తన అనాథాశ్రమంలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిరావ్ దినోత్సవ వేడుకలు, అన్నదాన కార్యక్రమం
- సీనియర్ జర్నలిస్టులకు సన్మానం

**కర్నూలు, ఆగస్టు 17:** సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కలెక్టర్ రంజిత్ భాషా అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 69 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని వెంకటరమణ కాలనీ లో ఉన్న కీర్తన ఆనాథాశ్రమంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు పాణ్యం ఎమ్మెల్యే, కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఏపీయూడబ్ల్యూజే పథకాన్ని సీనియర్ జర్నలిస్టు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బయ్య ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో ఈ సభలో వారు మాట్లాడుతూ..జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధి లాంటి వారన్నారు. సమాజంలోని మారుమూల ప్రాంతంలో ఏమి జరిగినా ప్రభుత్వాల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావడం లో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అలాగే సమాజంలో ప్రజలను పట్టి పీడిస్తున్న సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అయినా సమాజంలో ఇంకా అవినీతి, అక్రమాలు, అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. వాటిపై ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం మీడియా పై ఉందన్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో ఇంత వరకు ప్రెస్ క్లబ్ లేక పోవడం అనేది విచారకరమన్నారు. ప్రస్తుతం తాత్కాలిక ప్రెస్ క్లబ్ కు రెండు రూముల ఇచ్చామని, శాశ్వత ప్రెస్ క్లబ్ కు కూడా పరిశీలిస్తామని చెప్పారు. అలాగే జగన్నాథగట్టులో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సరైన రోడ్లు, మౌలిక సదుపాయాలు లేవని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే చాలా మంది జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు లేవని, ప్రభుత్వ జీవో రాగానే అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కృషి చేస్తామని చెప్పారు. 69 ఏళ్లుగా ఒక యూనియన్ పనిచేస్తుంది అంటే.. ఎంతో చరిత్ర ఉంటుందని, అంతటి చరిత్ర కలిగిన యూనియన్ ఆవిరావే వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. జర్నలిస్టులను ఐక్య పరచడంలో, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏపీయూడబ్ల్యూజే ముందుందన్నారు. ఈ సందరరేగా జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. అనంతరం 69వ వార్షికోత్సవం సందరరేగా ఏర్పాటు చేసిన కేక్ ను అనాథపిల్లల మధ్య కట్ చేశారు. పిల్లలకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు ఎన్వీ సుబ్బయ్య, సీనియర్ ఫోటో జర్నలిస్టు ఆంజనేయులు, సీనియర్ వీడియో జర్నలిస్టు చాంద్ భాష ను ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ ఘనంగా సత్కరించారు. అలాగే ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ ను ఏపీయూడబ్ల్యూజే జిల్లా, రాష్ట్ర నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, వీడియో జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు స్నేహాల్, సీనియర్ జర్నలిస్టులు శ్రీకాంత్, నాయకులు మల్లికార్జున, హరి, ఫయాజ్, ఇంతియాజ్, సుధాకర్, ఫోటో జర్నలిస్టు యూనియన్ నాయకులు సుధాకర్, అంజి, వీడియో జర్నలిస్టులు సురేష్, రెడ్డి, చెన్నయ్య, రఫీ, మద్దిలేటి, బాబు, మునిస్వామి పాల్గొన్నారు.





# పోచమ్మ తల్లికి శ్రావణమాసం మొక్కులు

## గ్రామ దేవతలకు తొలి పూజలు

## అమ్మవారికి బోనం సమర్పించిన మహిళలు



**భూపాలపల్లి ఆగస్టు 17 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలో పవిత్ర శ్రావణమాసం సందరరేగా ఆదివారం గ్రామస్తులు పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. కుటుంబ సమేతంగా తరలివెళ్లి మొదట గ్రామదేవతల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి పోచమ్మ తల్లికి మహిళలు బోనం సమర్పించారు. అమ్మవారికి చీర సారె నైవేద్యం సమర్పించి ఎదురు పిల్లలను ఇచ్చి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు పండాలని పిల్లాపాప చల్లగా ఉండాలని చల్లని తల్లి పోచమ్మ ను వేడుకున్నారు.



# కోటగుళ్లలో సోమవారం నందీశ్వరుని రెండవ వార్షికోత్సవం

## కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పూజలు

## గణపేశ్వరుడికి బిల్వార్చన



**భూపాలపల్లి ఆగస్టు 17 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరుడి రెండవ వార్షికోత్సవాన్ని కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. నందీశ్వరుడి ప్రతిష్టాపన కార్యక్రమం రెండు సంవత్సరాలు పూర్తయి మూడో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందరరేగా నందీశ్వరుడికి త్రివేణి సంగమం జలాభిషేకం, రుద్రాభిషేకం, గణపేశ్వరుడికి బిల్వార్చన నిర్వహించనున్నారు. శ్రావణమాసం చివరి సోమవారం జరిగే నందీశ్వరుడి వార్షికోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# షాడో నేత.. వసూళ్ల మేత

## పోలీస్ శాఖలో ఓ రాజకీయ నాయకుడి దందాలు

## అడ్డగోలుగా దండుకునేందుకు అండదండలు

## కీలక పోస్టింగ్‌ల కోసం అతడి చుట్టూ అధికారుల ప్రదక్షిణలు

## సిండికేట్ నడుపుతున్న ముగ్గురు డీసీపీలు

## కొందరు అధికారులపై నిఘా విభాగం ఆరా

## ఓ డీసీపీపై సర్కారు వేటు

**పల్లె వెలుగు హైదరాబాద్:** తెలంగాణ పోలీస్‌శాఖలో ఓ షాడో నేత వ్యవహారం కలకలం సృష్టిస్తోంది. ప్రభుత్వంలో తనకు పలుకుబడి ఉందని ప్రచారం చేసుకుంటున్న అతడిని ప్రసన్నం చేసుకుంటే చాలు... ఫోకల్ పోస్టింగ్ దక్కుతుందనే భ్రమతో పలువురు అంటకాగుతుండటం శాఖలో చర్చనీయాంశంగా మారింది. ఇందులో పలువురు ఏసీపీలు మొదలుకొని ఉన్నతాధికారుల వరకు ఉన్నారు. పలువురు డీసీపీలు అతడితో కలిసి దందాల్లో మునిగి తేలుతున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ రంగానికి చెందిన ఓ సొసైటీ అధ్యక్షుడి హోదాలో ఉన్న ఆ షాడో నేతతో అంటకాగుతున్న కొందరు పోలీస్ అధికారుల గురించి నిఘావర్గాలు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ జాబితాలో కొందరు ఐపీఎస్ అధికారులు ఉండటం విస్తుగొలుపుతోంది.

**ఆ డీసీపీల త్రయం తీరుతో కలకలం** కీలక కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న ముగ్గురు డీసీపీలు సిండికేట్‌గా ఏర్పడి దందా సాగిస్తుండడం పోలీస్‌శాఖలో కలకలం రేపుతోంది. వీరు నార్సింగి ప్రాంతంలో తరచూ కలుస్తూ సెటిల్‌మెంట్ల గురించి చర్చించుకోవడంతోపాటు తమ అక్రమార్జనను స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడులుగా పెడుతున్నారనేది శాఖలో బహిరంగ రహస్యంగా మారింది. అయినప్పటికీ వీరిపై చర్యల్లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

**పేకాట శిబిరం నుంచి నెలకు రూ.20 లక్షలు** వ్యవస్థీకృత నేరాల నియంత్రణ కోసం కీలక కమిషనరేట్‌లో ఓ జోన్‌ను పర్యవేక్షించిన ఓ డీసీపీ...పెద్దఎత్తున అక్రమార్జనకు పాల్పడ్డాడని, తన పరిధి కానప్పటికీ గతంలో తాను పనిచేసిన జోన్‌లో షాడో నేత అండతో తలదూర్చి అసాంఘిక కార్యకలాపాలకు అండగా నిలిచాడని ఆరోపణలున్నాయి. శాంతిభద్రతల విభాగం డీసీపీ పేరు చెప్పి పలు పబ్‌లలో డబ్బులు వసూలు చేశాడు. అత్యంత ఖరీదైన ప్రాంతంలోని ఓ గేటెడ్ కమ్యూనిటీలో శని, ఆదివారాల్లో పేకాట శిబిరం నడిపించేందుకు నెలకు రూ.20 లక్షల వరకు వసూలు చేశాడు. స్పాలలోకి నేరుగా వెళ్లి నెలవారీ మామూళ్లు పుచ్చుకున్నాడు. కొద్దిరోజుల క్రితం మహిళా భద్రత విభాగం అధికారులు స్పాలలో తనిఖీలు చేపట్టిన క్రమంలో అతడి దందా వెలుగుచూసింది. షాడో నేత దన్ను ఉన్నంతవరకు తనకేమీ కాదని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన ఈ డీసీపీ వ్యవహారం శ్రుతిమించడంతో ఉన్నతాధికారులు విచారణ జరిపి...ఇటీవలే వేటు వేశారు.

**‘భాయ్’ కోసం పనిచేయాలన్న అదనపు డీసీపీ** రాష్ట్రంలోనే కీలక జోన్‌లో పనిచేస్తున్న అదనపు డీసీపీ...గతంలో అవినీతిపై దర్యాప్తు చేసే విభాగంలో పనిచేశాడు. అందరి జాతకాలు తన వద్ద ఉన్నాయని, తనను ప్రసన్నం చేసుకోకపోతే పనిపడతానంటూ తన పరిధిలోని పోలీసులను అతడు బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. సెట్ కానారేన్స్‌లోనే షాడో నేతను ఏకంగా ‘భాయ్’గా సంబోధిస్తూ..అతడి కోసం పనిచేయాలని క్షేత్రస్థాయి పోలీసులకు సూచించినట్లు సమాచారం. దీన్ని తప్పుపట్టిన డీసీపీకి షాడో నేతతో ఫోన్ చేయించడం పోలీస్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. మరో కీలకమైన కమిషనరేట్‌లో వ్యవస్థీకృత నేరాల్ని పర్యవేక్షించే విభాగంలో పనిచేస్తున్న మరో డీసీపీ సైతం షాడో నేతతో కలిసి సెటిల్‌మెంట్లు చేస్తుండటంపై నిఘా విభాగం దర్యాప్తు ఆరంభించింది.

**జిమ్‌లో ఉన్నారు...వచ్చి కలవండి!** ప్రభుత్వంలోని కీలక పెద్దలతో షాడో నేత అంటకాగుతుండటం రాజకీయ వర్గాల్లోనూ విస్మయం కలిగిస్తోంది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన ఉత్తరాంధ్రకు చెందిన ఓ కీలక నేతతో సన్నిహితంగా మెలిగిన షాడో నేత..రాష్ట్ర విభజన అనంతరం గత ప్రభుత్వంలోని ఓ కీలక నాయకురాలికి దగ్గరగా ఉన్నాడు. తనను కలవాలనుకునే పోలీస్ అధికారులకు అతడు అపాయింట్‌మెంట్లు సైతం ఇస్తుండటం చర్చనీయాంశంగా మారింది. అతడు జిమ్‌లో ఉన్న సమయంలో అనుచరులు పోలీసులకు ఫోన్ చేసి ‘భాయ్‌ను వచ్చి కలవాల’ని చెబుతున్నారు. ఇటీవల ఓ అంశంపై వివాదం నేపథ్యంలో తనపై అభాండాలు వేశారంటూ తన అనుచరుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదులు చేయించిన షాడో నేత..ఒకే అంశంపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించడం గమనార్హం. ఓ డీసీపీ భూవివాదాల్లో తలదూర్చుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నాడు. తన జోన్ పరిధిలోని భూవివాదాలను సెటిల్ చేసే బాధ్యతను అతడి కుటుంబ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు. తన సెటిల్‌మెంట్ల వ్యవహారాలను బహిర్గతం చేస్తున్నారంటూ తన కార్యాలయంలోని సిబ్బందిని మార్చేయడం చర్చనీయాంశమైంది. ఇంకో డీసీపీ సైతం భూవివాదాల్నే లక్ష్యంగా చేసుకొని దందాలు సాగిస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం తన భూమి పొసెషన్ కోసం సహకరించాలని ఓ వ్యక్తి కోరగా...ఎకరాకు రూ.50 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో అతడు కిమ్మనకుండా వెనుదిరిగాడు. ఒక వెంచర్‌కు రాకపోకలు సాగించే మార్గం లేకపోవడంతో..షాడో నేతతో కలిసి ఓ డీసీపీ ఇటీవల స్వయంగా రంగంలోకి దిగి ఇరువర్గాలకు రాజీ కుదిర్చాడు. ఇందుకుగాను 2 ప్లాట్లను తన కుటుంబ సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. షాడో నేత అండతో భూవివాదాలకు సంబంధించిన కేసుల్ని డీల్ చేస్తూ వాటాలు డిమాండ్ చేస్తున్నాడు. ఓ బాధితుడు ఇటీవల డీసీపీని కలిసి తనకు చెందిన 500 గజాల స్థలంపై కబ్జారాయుళ్లు కన్నేశారంటూ గోడు వెళ్లబోసుకున్నారు. దీనిపై డాక్యుమెంట్లు సరిగ్గా ఉంటే రూ.30 లక్షలు.. సరిగ్గా లేకుంటే రూ.50 లక్షలు ఇవ్వాలని డీసీపీ నేరుగానే అడిగినట్టు విస్తృత ప్రచారం జరిగింది.



# తెలంగాణలో వర్షాలు..

## అందుబాటులోకి టోల్ ఫ్రీ నంబర్



**పల్లె వెలుగు దినపత్రిక:** తెలంగాణలో కురుస్తోన్న భారీ వర్షాల నేపథ్యంలో పంచాయతీ రాజ్ శాఖ ఈఎన్‌సీ కార్యాలయంలో ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. టోల్‌ఫ్రీ నంబర్ 040-3517-4352ను అందుబాటులోకి తీసుకొచ్చింది. భారీ వర్షం, వరదల కారణంగా ఎక్కడైనా రహదారులు దెబ్బతిన్నా, కల్వర్టులు కూలినా, గండ్లు పడ్డా వెంటనే సంబంధిత నంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపింది. ప్రతి సర్కిల్ స్థాయిలోనూ కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది....

# కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప ఘనంగా బోనాలు



**వెల్దండ ఆగస్టు 17 పల్లె వెలుగు దినపత్రిక** వెల్దండ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప బోనాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి పాల్గొన్నారు అనంతరం కురుమ సంఘం నాయకులు శాల్వతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఘనంగా జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ చిందం లక్ష్మి కృష?య్య, మాజీ ఉపసర్పంచి జంగిల్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ లలిత తంబాల్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి, కురుమ సంఘం నాయకులు కృష?, బడ్క రామకృష?, వెంకటయ్య, నమ్మ మల్లయ్య, నమ్మ వెంకటయ్య, నెట్ట జంగయ్య, నెట్ట మల్లయ్య, పేట శ్రీశైలం, బీరప్ప, కుమార్, టిఆర్ఎస్ నాయకులు ఆనంద్ రాజు, గోరటి రాజు, శేఖర్, ఎంఎస్ గౌడ్, వెంకటయ్య, శ్రీను, సైదులు, అనిల్, పాల్గొన్నారు.

# ‘అపార్’ తప్పనిసరి..!!

**- బోర్డ్ ఎగ్జామ్ రిజిస్ట్రేషన్కు ఐడీలను సమర్పించాలి- సీబీఎస్ఈ తాజా నిర్ణయంపై వివాదం**

**- సమాచార భద్రత, గోప్యతపై**

**- నిపుణులు, మేధావుల ఆందోళన**

**న్యూఢిల్లీ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెంకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) తీసుకున్న తాజా నిర?యం వివాదమవుతున్నది.

సీబీఎస్ఈ విద్యార్థులు పది, 12వ తరగతుల బోర్డు పరీక్షలకు నమోదు చేసుకునేటప్పుడు అపార్ ఐడీలను సమర్పించటం తప్పనిసరి చేసింది. ఇప్పుడు ఈ నిర?యంపై అందరిలోనూ అనుమానాలు, ఆందోళనలు కలుగుతున్నాయి. ముఖ్యంగా డేటా భద్రత, వ్యక్తిగత గోప్యతకు సంబంధించి తీవ్ర చర్చ నడుస్తున్నది.

**అపార్ అంటే..?** ఆధార్ తరహాలో విద్యార్థుల కోసం తీసుకొచ్చిందే అపార్. అపార్ అంటే ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ. దీనిని సంక్షిప్త రూపం అపార్. ఇది 12 అంకెలతో ఐడీని కలిగి ఉంటుంది. కేంద్రం తీసుకొచ్చిన వివాదాస్పద జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 ద్వారా అపార్ను ప్రవేశపెట్టారు. ఇది విద్యార్థి ఎన్రోల్మెంట్కు అనుసంధానించబడిన ఒక గుర్తింపు సంఖ్య. ఇందులో విద్యార్థికి సంబంధించిన విద్యా వివరాలు ఉంటాయి. అంటే విద్యార్థి ఎల్కేజీలో చేరినప్పటి నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు సంబంధించిన సమాచారం అందులో ఉంటుంది. అంటే ఎడ్యుకేషనల్ స్కోర్స్, విజయాలు, సంబంధిత గణాంకాలు వంటివి ఉంటాయి. ఇది ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ ప్లాటామ్ డిజిలాకర్ ద్వారా విద్యార్థుల రిపోర్ట్ కార్డులు, రికార్డులను యాక్సెస్ చేయడాన్ని సులభతరం చేస్తుంది.అపార్ ఐడీ నకిలీ విద్యా సర్టిఫికెట్లను అంతం చేస్తుందని ప్రభుత్వం చెప్పినప్పటికీ.. సీబీఎస్ఈ చర్యపై నిపుణులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఇది గోప్యతకు భంగం కలిగించే ప్రమాదము ఉన్నదని వాదిస్తున్నారు. ఇందుకు వారు ‘ఆధార్’ను ఉదాహరణగా చూపుతున్నారు. ఆధార్ ద్వారా జరిగిన గోప్యత, వ్యక్తిగత సమాచార ఉల్లంఘనలను గుర్తు చేస్తున్నారు. అపార్ ఐడీని తప్పనిసరి చేయటం ద్వారా వ్యక్తిగత గోప్యత, సమాచార భద్రత, స్వేఛకు భంగం వాటిల్లుతుందని ఆరోపిస్తున్నారు. తాజా పరిణామంపై సాఫ్ట్వేర్ ఫ్రీడమ్ లా సెంటర్ (ఎస్ఎఫ్ఎల్సీ) వ్యవస్థాపకురాలు మిషి చౌదరి స్పందించారు. భారతీయులను ప్రతీరోజూ కొత్త గుర్తింపు పత్రాలను అడుగుతున్నారని తెలిపారు. ‘మొదటగా ఆధార్ అన్నారు, ఇప్పుడు చిన్నారులను అపార్తో ముడిపెడుతున్నారు.




తల్లిదండ్రులను వేధిస్తున్నారు. అపార్కు చట్టబద్ధత లేదు’ అని మిషి చౌదరి తెలిపారు. ఇటు నిపుణులు, మేధావులు, తల్లిదండ్రుల నుంచి ఆందోళనలు వెల్లువెత్తుతున్న తరుణంలో సీబీఎస్ఈ ఈ నిర?యంపై ఇంకా స్పందించాల్సి ఉన్నది. 2023లో కేంద్రం ప్రారంభించిన ‘వన్ నేషన్, వన్ స్టూడెంట్’ పథకం కింద పాఠశాలలు తమ వార్డుల అపార్ ఐడీలను స ృష్టించడానికి తల్లిదండ్రుల సమ్మతిని తీసుకోవాలని విద్యా మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు లేఖ రాసింది. అపార్ ఐడీని పొందటానికి ఒక విద్యార్థి పేరు, వయస్సు, పుట్టిన తేదీ, లింగం, ఫోటో, ఆధార్ నెంబర్తో సహా తన వ్యక్తిగత వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.

# ఎండబెట్ల బ్రిడ్జి నిర్మాణం గూర్చి ఎమ్మెల్యే తీసుకునే చర్యలేమిటి

**బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్**



**నాగర్ కర్నూల్ ఆగస్టు17 పల్లెవెలుగు దినపత్రిక** తాడూరు మండల కేంద్రంలో బిఎంపి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం బహుజన్ ముక్తి పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ మాట్లాడుతూ భారీగా కురుస్తున్న వర్షాలకు నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలనుండి జిల్లా కేంద్రానికి రాకపోకలకు ఆగిపోడడంతో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచికుళ్ళ రాజేష్ రెడ్డి గారు స్పందిస్తూ గుడిపల్లి, తిర్మలాపూర్ లను సందర్శించి అక్కడి సమస్యలకు స్పందించడంతో పాటు,నాగనూల్ నూతన బ్రిడ్జి చేస్తామని హామీ ఇవ్వడం, మరియు చర్మతిర్మలాపూర్ బ్రిడ్జిని వేస్తామని హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, అదేవిధంగా గత సంవత్సరం కేసరి సముద్రంపై ఎండబెట్ల దగ్గర నూతన బ్రిడ్జిని నిర్మిస్తామని భూమి పూజ కూడా చేశారు కాని ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ఇట్టి బ్రిడ్జి నిర్మాణం పై ఎమ్మెల్యే ఎలాంటి స్పందన లేదు కావున ఇట్టి బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాగనూల్,కేసరి సముద్రం, తిర్మలాపూర్ బ్రడ్జీ లతో పాటు గగ్గల పల్లి దగ్గర ఉన్న బ్రిడ్జి కూడా నిర్మాణం చేయాలని ఇట్టి బ్రిడ్జిల నిర్మాణంలో గత సంవత్సరంలో ఇచ్చిన హామీల మాదిరిగా కాకుండా ఈ సారైనా నూతన బ్రిడ్జీలు నిర్మాణం చేసి ప్రజల సమస్యలు పరిష్కరించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని తన చిత్త శుద్దిని నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియూఎస్ఐ జిల్లా కార్యదర్శి మిద్దె రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆదిరాల వెంకటయ్య లు పాల్గొన్నారు.

# కోల్ మైన్స్ అధికారుల సమస్యలు పరిష్కరించాలి..

**- అసోసియేషన్ నేతలు లక్ష్మీపతి గౌడ్, పెద్ది నరసింహులు..**

**- భూపాలపల్లిలో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం..**

**- నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన..**

**భూపాలపల్లి ఆగస్టు 17 పల్లె వెలుగు ప్రతినిధి:** కోల్ మైన్స్ అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) శాఖ అధ్యక్షులు తాళ్లపెల్లి లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు అన్నారు.సింగరేణి శాఖకు చెందిన కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని ఏరియాల ఆఫీసర్స్ ప్రతినిధులు పాల్గొని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో అసోసియేషన్ శాఖ అధ్యక్షులు తాళ్లపెల్లి లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రటరీ పెద్ది నరసింహులు మాట్లాడుతూ పరార్మేన్స్ రిలేటెడ్ పే (పి ఆర్ పి) అంశాన్ని ప్రధాన ఎజెండాగా తీసుకుని, కోల్ ఇండియాలో ఇప్పటికే గత కొంతకాలం క్రితమే రిలేటెడ్ పే చెల్లింపులు జరిపినప్పటికీ, సింగరేణి అధికారులకు ఇలాంటివి ఇంకా చెల్లించకపోవడం విచారకరం అని అన్నారు. ఇది అధికారుల వేతనంలో ఒక భాగం కాబట్టి తక్షణమే చెల్లించాలని కోరారు. పి ఆర్ పి ప్రస్తుత పరిస్థితిపై




విశ్లేశించి, త్వరితగతిన చెల్లింపులు జరిగేలా అసోసియేషన్ తగు చర్యలు తీసుకుంటుందని వివరించారు. అధికారుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కొనసాగుతున్న ఆందోళనల్లో భాగంగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సందఠరేగా అన్ని ఏరియాల ఆఫీసర్స్, ప్రతినిధుల సూచనలు తీసుకుని నల్ల బ్యాడ్జిలు ధరించడం కొనసాగించాలని ఏకగ్రీవ నిర?యం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నెల 31 వరకు ఈ బ్యాడ్జిలు ధరించడం కొనసాగుతుందని, తరువాత కార్యాచరణను సమయానుకూలంగా తెలియజేస్తామని వారు చెప్పారు. పై అధికారుల నుండి ఎలాంటి హామీ రాలేదు కాబట్టి, ప్రస్తుతం ఆందోళనను శాంతియుతంగా నల్ల బ్యాడ్జిలు ధరించి కొనసాగించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్రం లోని అన్ని సింగరేణి ప్రాంతాల ఆఫీసర్స్ ప్రతినిధులు, సీఎంఓఏఐ సింగరేణి ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సిహెచ్ రాజగోపాల్, నాయకులు నజీర్, అన్ని ప్రాంతాల సింగరేణి ఆఫీసర్స్ ప్రతినిధులు, సీఎంఓఏఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట



**మాడుగుల ఆగస్ట్ 17 పల్లె వెలుగు దినపత్రిక** మాడుగుల మండలం కలకొండ గ్రామంలో మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా శాలువాతో సన్మానించారు మాడుగుల మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి మాజీ సర్పంచులు జంగయ్య గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ ఐజాక్ క ృషా?రెడ్డి యాదయ్య మాజీ మార్కెట్ డైరెక్టర్ సుభాష్ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు చందు రెడ్డి శివ బాలరాజు సైదులు శ్రీను మల్లేష్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కోట మైసమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట



**తలకొండపల్లి ఆగస్టు 17 (పల్లె వెలుగు దినపత్రిక )**కోట మైసమ్మ ఆశీస్సుల తో తలకొండపల్లి మండల ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని మెదక్ పల్లి గ్రామంలో కసిరెడ్డి విజేందర్ రెడ్డి కుటుంబం నిర్మించిన కోట మైసమ్మ దేవాలయ నిర్మాణం పూర్తి చేసుకొని ఈరోజు కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కళ్యాణం ఎంతో రంగ రంగ వైభవంగా సాగింది. ఇట్టి కార్యక్రమానికి తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ కోట మైసమ్మ ఆశీస్సులు తలకొండపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలందరూ ఆమె దయ వల్ల సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోట మైసమ్మ అమ్మవారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు వెంకట్ రామ్ రెడ్డి. అల్వాల్ రెడ్డి. నాయకులు తిరుపతి రెడ్డి. మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు విషు?వర్ధన్ గౌడ్. కరుణాకర్ రెడ్డి. జగన్నాథం ,నరేందర్ గౌడ్. రాజు. వీరస్వామి,కుమార్ గౌడ్ ,సుధాకర్ రెడ్డి , కాసన్న గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఆవిష్కరణ





**కడ్తాల్ ఆగస్ట్ 17 (పల్లె వెలుగు దినపత్రిక)** ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం, ముద్విన్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహుజన వీరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో, బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శ్రీ తల్లోజు ఆచారి గారితో కలిసి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తుళ్ల వీరేందర్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

సమానత్వం సమాజ శ్రేయస్సుకు ఉత్తమమని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం మొఘల్ వలసవాదుల ఆధిపత్యానికి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి నిలిచిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు.అనేక అణచివేతల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. ఈ విగ్రహ ప్రతిష్టాపన బహుజనుల ఆత్మగౌరవానికి అద్దం పట్టడమే కాకుండా, సర్వాయి పాపన్న త్యాగాలు, ఆశయాలను, భవిష్యత్ తరాలకు సూర్తేనిస్తుంది. అన్నారు ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తూ ,తన చరిత్రను భావితరాలకు తెలియజేస్తూ... గోల్కొండ ఖిల్లాను రాజ్యమేలిన పాపన్న గౌడ్ గారిని ఈ మహెూత్సవ కార్యక్రమం సందఠరేగా స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ పార్టీ అధికార ప్రతినిధి శ్రీ తుళ్ల వీరేందర్ గౌడ్, ఆయిల శ్రీనివాస్ గౌడ్ బీసీ కుల సంఘ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశిష్ట సంస్కృతికి ప్రతీక బోనాలు

**కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్**



**కడ్తాల్ ఆగస్టు 17 (పల్లె వెలుగు దినపత్రిక)** కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నాలుగు రోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం రోజున కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, స్థానిక నేతలతో కలిసి ఈదమ్మ మాంధాత దేవాలయంలో నిర్వహించిన అభిషేకం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ముదిరాజు(పెద్దమ్మ బోనాలు),కురుమ(బీరప్ప బోనాలు),వడ్డెర(ఈదమ్మ బోనాలు),రజకుల(మడేలు స్వామి బోనాలు), నాయీబ్రాహ్మనుల(మైసమ్మబోనాలు) ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల కార్యక్రమంలో పాల్గొన్నారు.బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి బోనాల వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందఠరేగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ మన ప్రాంతంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో ప్రతి ఒక్కరు కలకలలాడాలని,గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివ ృద్ధి చెందాలని, గ్రామ ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్క ృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్క ృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ జడ్పీటీసీ విజిత రెడ్డి,కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్,మాజీ ఎంపీటీసీ లచ్చిరామ్ నాయక్,జోగు వీరయ్య,బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సత్యం యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్,గురిగళ్ల రామచంద్రయ్య, చేగురి రాములు, మంగలపల్లి నర్సింహ్మా క్యామ వెంకటేష్, కోషిక యాదయ్య, కేశని యాదయ్య, చెన్నమోని శేఖర్, బోసు వెంకటేష్, రేపని యాదయ్య, గండికోట యాదయ్య, పిప్పళ్ళ వెంకటేష్ ,జల్కం నాగార్జున, బండ శ్రీనివాస్,సిలివేరు క ృష?య్య తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ బిజెపి మండల అధ్యక్షుల ప్రశిక్షణ శిబిరం





**శంషాబాద్ ఆగస్టు 17 (పల్లె వెలుగు దినపత్రిక )** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్ రాంచందర్ రావు గారి చేతులమీదుగా బిజెపి మండల అధ్యక్షుల ప్రశిక్షణ్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగా రెడ్డి అర్బన్ %ు% రూరల్ మరియు వికారాబాద్ జిల్లాల మండల అధ్యక్షులకు శిక్షణా సమావేశాలు నిర్వహించడం జరిగిందిసైద్ధాంతిక సాధికారత మరియు సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడానికి చేపట్టవలసిన ప్రణాళికలను, నిర్మాణాత్మక వ్యూహాలను గురించి శ్రీ రాంచందర్ రావు గారు మండల అధ్యక్షులకు ఈ కార్యాశాలలో దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు గారు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గారు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గారు పాల్గొన్నారు.



# ఆకినపల్లి గ్రామంలోఅంబేద్కర్ విగ్రహదాత దూడపాక పోషయ్యా(రిటైర్డ్ డూప్యూటి తహసీల్దార్)లికు సన్మానం

మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 17 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన దూడపాక పోచయ్య రిటైర్డ్ డిప్యూటీ తాసిల్దారుగా ఉద్యోగరీత్యా హనంకొండ లో ఉంటూ ఉన్న ఊరుకు తనకు తోచిన సహాయం చిరస్థాయిగా పేరు ఉండాలని అంబేద్కర్ విగ్రహం బహుకరణ చేయడం జరిగింది అతను కొన్ని సంవత్సరాల తర్వాత మొదటిసారిగా తన గ్రామమైన ఆకినపల్లికి వచ్చిన సందర్భంగా ఘనంగా ఆహ్వానం పలికిఘనంగా సన్మానించారురాజకీయంగా,ఉద్యోగ పరంగా,సమాజానికి,ఏకంగా దేశ సేవకు ఇద్దరు కొడుకులను మేజర్ గా అందించిన ఉన్నతమైన సేవాభావాలు కలిగిన గౌ.శ్రీ. పోశయ్యా (పోలీస్ పటేల్)గా తొలి సారిగా పనిచేశారు. దూడపాక పోషయ్య చేతులమీదుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో బాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ తన గ్రామానికి,సమాజ సేవలో,దేశ భౌషత్ నిర్మాణం లో ఇంకా నా పాత్ర మిగిలే ఉందని...గ్రామానికి ఇంకా సేవలు అందించడానికి ముందు ఉంటానని చెప్పారు..తన సతీమణి శ్రీమతి శ్రీ సుశీల గారు1994/95 సంఎంలో %వీుఞ% గా కూడా గ్రామానికి సేవలు అందించిన తీరు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి %ఉ ఞూ% మండల అధ్యక్షులు దూడపాక రాజు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూడ పాక భద్రయ్య,%ఙఞు వీుఞ% ,బైరగొని లవయ్య,%వీూూ% మాజీ గ్రామ అధ్యక్షుడు దూడపాక ప్రభాకర్, జై భీమ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ఎం దూడపాక రమేష్,ఉపాధ్యక్షులు దూడపాక సమ్మయ్య(కాంగ్రెస్), కోశాధికారి గద్దం రమేష్, మెట్టు వెంకటస్వామి సొసైటీ డైరెక్టర్, గండు రవీందర్ దూడపాక జలంధర్ దూడపాక రాజేశం ఆర్టిఐ డి శ్రీకృష్ణ? డిఎస్సి జిల్లా విద్యార్థి నాయకులు మంద సాంబయ్య,బోయిన రమేష్(రవి), పెద్దమనిషి ఓదెలు దప్పు కళాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# డాక్టరేట్ అవార్డు గ్రహీత దూడపాక రమేష్ కు ఘనంగా సన్మాన సభ.



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 17 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలం ఆకినపల్లి గ్రామంలో జై భీమ్ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు .. గత నెల జులై నెల 27 శని వారం రోజున డ్రీమ్ అచీవ్మెంట్ గోవా 2025. రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ అలాగే 21 సంచ్రీ బుక్ ఆఫ్ రికార్డ్ అలాగే హెచ్ ఎస్ సి థియోలాజికల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ యూఎస్ఏ వారి సంయుక్త నిర్వహణలో సాహిత్య రంగంలో గౌరవ డాక్టరేట్ ను గోవా రాష్ట్రంలో గౌ.శ్రీ. దూడపాక రమేష్ కి ప్రధానం చేయడం వల్ల తన సొంత గ్రామం ఐన ఆకినపల్లి గ్రామం లో గ్రామ ప్రజలతో పాటు జై భీమ్ టీం సభ్యులు కలిసి డాక్టర్ ఎం దూడపాక రమేష్ ని ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ తన జీవితంలో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ఎదిగిన తను సాహిత్య రంగంలో గౌరవ డాక్టరేట్ ను అందుకోవడం ఎంత ఆనందంగా ఉందో అంతకు రెట్టింపుగా తన సొంత గ్రామం నుండి గౌరవింపబడడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ గౌరవాన్ని అందించిన నా ప్రియమైన వారందరికీ రుణపడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దూడపాక పోషయ్య (రిటైర్డ్ డూప్యూటి తహసీల్దార్) ఈ సభ నిర్వహణ దూడపాక రాజు జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి %ఉఞూ% మండల అధ్యక్షులు గారి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూడపాక భద్రయ్య,%వీూూ% గ్రామ అధ్యక్షుడు దూడపాక ప్రభాకర్,జై భీమ్ కమిటీ కోశాధికారి గద్దం రమేష్,%ఙఞు వీుఞ% బైరగొని లావయ్య, గండు రవీందర్, మెట్టు వెంకటస్వామి(సొసైటీ డైరెక్టర్) దూడపాక సమ్మయ్య కాంగ్రెస్ అధ్యక్షులు,దూడపాక జలంధర్,%ఱ%.రాజేష్(ఆర్టీఐ),%ఱ%.శ్రీకృష్ణ? జిల్లా డీఎస్సీ విద్యార్థి నాయకులు,పెద్దమనిషి ఓదెలు,మంద సాంబయ్య,డప్పు కళాకారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహ ధ్వంసం పై ఆర్యవైశ్య సంఘాల తీవ్ర నిరసన

కల్వకుర్తి ఆగస్ట్17 (పల్లె వెలుగు దినపత్రిక) కల్వకుర్తిపట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం తీవ్ర సంచలనం రేపింది. ఈ ఘటనపై ఆర్యవైశ్య సంఘాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. సంఘటన జరిగిన విషయం తెలుసుకున్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు సంఘటనా స్థలాన్ని సందర్శించి విగ్రహ ధ్వంసాన్ని పరిశీలించారు.వీరంతా ఘాటుగా స్పందిస్తూ, దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహానాయకుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత బాధాకరమన్నారు. అహింసా మార్గాన్ని అనుసరించి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించిన మహాత్ముడిపై ఇలా దాడిచేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐ నాగార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి మాట్లాడుతూ %--% "గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆర్యవైశ్యుల ఆందోళనకు మేం పూర్తి మద్దతుగా ఉంటాం" అని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, పట్టణ సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గంప శ్రీనివాస్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.పలువురు ప్రముఖులు ం సంబు ముత్యాలు, కొండూరు కృష్ణ?య్య, గంప వెంకటేష్, గందేరవి, శివ శ్రీనివాస్, కల్మచర్ల గోపాల్, జూలూరు వీరేష్, రామ్మోహన్, గుబ్బ కిషన్, సంబు తరుణ్, గుబ్బ ప్రభాకర్, బచ్చు రఘు, కంది ప్రవీణ్, కల్వ ఆంజనేయులు ం పాల్గొని సంఘటనా స్థలంలో నిరసన తెలిపారు. విగ్రహ ధ్వంసం వెనక ఉన్న దుండగులను వెంటనే పట్టుకొని శిక్షించకపోతే ఆర్యవైశ్య సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి దిగుతాయని హెచ్చరించారు.



# రైతులకు యూరియా సరఫరా చేయలేక చేతులు ఎత్తేసిన ప్రభుత్వం.

### కాంగ్రెస్ సర్కార్ లో రైతులకు ఇబ్బందులు.
### యూరియా అందించేంత వరకు రైతులకు అండగా బిఆర్ఎస్ పోరాటం.



కేసముద్రం, ఆగస్ట్ 17 పల్లె వెలుగు కాంగ్రెస్ కు ఓటు వేస్తే మోసపోయి గోస పడతారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్టుగానే నేడు రైతులు యూరియా కోసం గోసపడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రైతులకు యూరియా బస్తాలను సరఫరా చేయనందుకు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి నిరసనగా రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం మాజీ జెడ్పీటీసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు నీలం దుర్గేష్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారులో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదని, యూరియా లేక అన్నదాతలు విలవిలలాడుతున్నారని, రైతులకు యూరియాను వెంటనే నిబంధనలు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతులు వ్యవసాయాన్ని పండగలా చేసుకున్నారని, కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం రోజుల తరబడి పడిగాపులు పడుతున్నారని, రైతులకు సరిపడా యూరియా అందించేంత వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. రైతన్నలకు యూరియా అందించలేక చేతులు ఎత్తేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మూడు రోజుల్లో రైతులకు యూరియా అందేలా చూస్తామన్న మండల వ్యవసాయాధికారి వెంకన్న హామీ మేరకు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మోడెం రవీందర్ గౌడ్, ధన్నసరి సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సట్ల వెంకన్న, కేసముద్రం విలేజ్ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్, బిసి నాయకులు రమేష్, కేసముద్రం విలేజ్ మాజీ సర్పంచ్ ఎన్నమల ప్రభాకర్, బానోత్ వెంకన్న నాయక్, కొమ్ము రాహుల్, సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, వల్లందాస్ రవి, రడం శ్రీనివాస్, సాయి, ఏకరాజ్యం, మాజీ ఎంపీటీసీ చందు నాయక్, కడబోయిన కృష్ణ? తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల పూజలు



భూపాలపల్లి ఆగస్టు 17 పల్లె వెలుగు ప్రతినిధి: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సతీమణి వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



## కుప్పగండ్లలో ఘనంగా శ్రీ పెద్దమ్మతల్లి బోనాలు



వెల్దండ ఆగస్టు 17 పల్లె వెలుగు దినపత్రిక నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించారు సాయంత్రం వేళలో మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా పెద్దమ్మ గుడికి చేరుకున్నారు అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మట్ట శారదమ్మ గారు తోపాటు మహిళలు గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తునభక్తి శ్రద్ధలతో బోనాలు నిర్వహించారు

## సర్పంచ్ ఎన్నికలు.. పింఛన్లు పెంచే ఛాన్స్!



పల్లె వెలుగు న్యూస్తెలంగాణ :సర్పంచ్ ఎన్నికలు..పింఛన్లు పెంచే ఛాన్స్! తెలంగాణ :స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలను క్లీన్ స్వీప్ చేసే దిశగా కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది.ఇందులో భాగంగానే పింఛన్లు పెంచే యోచనలో హస్తం పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది.దివ్యాంగుల రూ.4,000 నుంచి రూ.6,000కు..మిగితా పింఛన్ లబ్ధిదారులకు రూ.2,000 నుంచి రూ.4,000కు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.ఈ హామీని అమలు చేయాలని ప్రతిపక్షాలు సైతం డిమాండ్ చేస్తున్నాయి.దీంతో ఫించన్లు పెంచి స్థానిక ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ భావిస్తోంది.

## ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజేంద్రపాల్ గౌతమ్ కి ఘన స్వాగతం పలికిన పోతుగంటి అశోక్



పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు): ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం కార్యవర్గ సమావేశానికి తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు రాజేంద్రపాల్ గౌతమ్ కి ఘన స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు నాగరి గారి ప్రీతం మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్. ఈ కార్యక్రమంలో చల్లంపల్లి మాజీ సర్పంచ్ నాయిని నరేందర్ పాల్గొనడం జరిగింది.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రఆవిష్కరణ మహోత్సవం



పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తూ ,తన చరిత్రను భావితరాలకు తెలియజేస్తూ... గోల్కొండ ఖిల్లాను రాజ్యమేలిన పాపన్న గౌడ్ ని ఈ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ బిజెపి పార్టీ అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్, ఆయిల శ్రీనివాస్ గౌడ్ బీసీ కుల సంఘ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం





**- ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు**
**- జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**
**- ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కలెక్టర్ రంజిత్ భాషా**
**- కీర్తన అనాథాశ్రమంలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిరావ దినోత్సవ వేడుకలు, అన్నదాన కార్యక్రమం**
**- సీనియర్ జర్నలిస్టులకు సన్మానం**

**కర్నూలు, ఆగస్టు 17:** సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కలెక్టర్ రంజిత్ భాషా అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 69 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని వెంకటరమణ కాలనీ లో ఉన్న కీర్తన ఆనాథాశ్రమంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు పాణ్యం ఎమ్మెల్యే, కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఏపీయూడబ్ల్యూజే పథకాన్ని సీనియర్ జర్నలిస్టు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బయ్య ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో ఈ సభలో వారు మాట్లాడుతూ..జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధి లాంటి వారన్నారు. సమాజంలోని మారుమూల ప్రాంతంలో ఏమి జరిగినా ప్రభుత్వాల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావడం లో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అలాగే సమాజంలో ప్రజలను పట్టి పీడిస్తున్న సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అయినా సమాజంలో ఇంకా అవినీతి, అక్రమాలు, అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. వాటిపై ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం మీడియా పై ఉందన్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో ఇంత వరకు ప్రెస్ క్లబ్ లేక పోవడం అనేది విచారకరమన్నారు. ప్రస్తుతం తాత్కాలిక ప్రెస్ క్లబ్ కు రెండు రూముల ఇచ్చామని, శాశ్వత ప్రెస్ క్లబ్ కు కూడా పరిశీలిస్తామని చెప్పారు. అలాగే జగన్నాథగట్టులో జర్నలిస్టులకు ఇచ్చిన స్థలాలకు సరైన రోడ్లు, మౌలిక సదుపాయాలు లేవని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని, తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే చాలా మంది జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు లేవని, ప్రభుత్వ జీవో రాగానే అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కృషి చేస్తామని చెప్పారు. 69 ఏళ్లుగా ఒక యూనియన్ పనిచేస్తుంది అంటే.. ఎంతో చరిత్ర ఉంటుందని, అంతటి చరిత్ర కలిగిన యూనియన్ ఆవిరావే వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. జర్నలిస్టులను ఐక్య పరచడంలో, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏపీయూడబ్ల్యూజే ముందుందన్నారు. ఈ సందఠరేగా జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. అనంతరం 69వ వార్షికోత్సవం సందఠరేగా ఏర్పాటు చేసిన కేక్ ను అనాథపిల్లల మధ్య కట్ చేశారు. పిల్లలకు అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు ఎన్వీ సుబ్బయ్య, సీనియర్ ఫోటో జర్నలిస్టు ఆంజనేయులు, సీనియర్ వీడియో జర్నలిస్టు చాంద్ భాష ను ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ ఘనంగా సత్కరించారు. అలాగే ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ ను ఏపీయూడబ్ల్యూజే జిల్లా, రాష్ట్ర నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్వీ సుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, వీడియో జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు స్నేహాల్, సీనియర్ జర్నలిస్టులు శ్రీకాంత్, నాయకులు మల్లికార్జున, హరి, ఫయాజ్, ఇంతియాజ్, సుధాకర్, ఫోటో జర్నలిస్టు యూనియన్ నాయకులు సుధాకర్, అంజి, వీడియో జర్నలిస్టులు సురేష్, రెడ్డి, చెన్నయ్య, రఫీ, మద్దిలేటి, బాబు, మునిస్వామి పాల్గొన్నారు.





## సీపీ రాధాకృష్ణన్‌ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఖరారు చేసిన ఎన్డీఏ



భారత ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఖరారు చేసిన ఎన్డీఏ ప్రభుత్వం అతను కోయంబత్తూరు నుంచి 1998లో జరిగిన ఉప ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. తిరిగి 1999లో గెలిచి ఐదేళ్లు ఎంపీగా కొనసాగారు. ఇక అన్నీ వరుస ఓటములే! మూడు సార్లు వరుసగా ఓటమిని చవి చూశారు. కానీ మొదటి నుంచి ఆర్ఎస్ఎస్ వీరాభిమాని, క్రమశిక్షణ గల నేత. తమిళనాడులో బీజేపీ విస్తృతి కోసం విశేష కృషి చేశారు.. కానీ ఫలితం లేదు. అతనే సీపీ రాధాకృష?న్. తెలంగాణ గవర్నర్ తమిళి సై రాజీనామా చేసినప్పుడు పుదుచేరి లెఫ్టినెంట్ గవర్నర్ గా, తెలంగాణ గవర్నర్ గానూ మూడు నెలలు పని చేశారు. జార?ండ్ గవర్నర్ గా కూడా పని చేశారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్ గా కొనసాగుతున్నారు. రాధాకృష?న్ అదృష్టవంతుడు అనే చెప్పాలి. బీజేపీ సీనియర్ దిగ్గజాల పేర్లు పరిశీలనలోకి వచ్చినప్పటికీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాటకే ప్రాధాన్యం ఇచ్చారు! భారత ఉప రాష్ట్రపతి ఎన్డీఏ అభ్యర్థిగా సీపీ రాధాకృష?న్ ఎంపికయ్యారు. బీజేపీ పార్టీమెంటరీ పార్టీ బోర్డు ఈమేరకు కీలక నిర?యం తీసుకుంది. ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష?న్ పేరును బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అధికారికంగా ప్రకటించారు. ఈనెల 21వ తేదీన ఈ పదవికి ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఎన్నిక లాంఛనమే! పెద్దగా అనుభవం లేకుండానే పెద్దల సభ రాజ్యసభకు అధ్యక్షత వహించబోతున్నారు. భారత ఉప రాష్ట్రపతి కాబోతున్నారు. సౌమ్యుడు, విద్యావేత్త, విలక్షణ వ్యక్తిత్వం వెరసి అదృష్టం ఆయన్ని వరించింది. తమిళనాడు నుంచి ఈసారి ఉప రాష్ట్రపతి గా రాధాకృష?న్ రాబోతున్నారు. అని జెపి నడ్డా తెలిపారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు.



**ములుగు జిల్లా బ్యూరో : ఆగస్టు 17( పల్లె వెలుగు )** ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున జిల్లాస్థాయి అధికారులందరూ ప్రత్యేక అధికారులుగా నియమించబడి క్షేత్రస్థాయిలో ఉండటం వలన ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో: ఆగస్టు 17( పల్లె వెలుగు )** ములుగు మండలంలోని జాకారం గ్రామానికి చెందిన గ్రామ వాస్తవ్యులు, సీనియర్ జర్నలిస్ట్ నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పిట్టల మధుసూదన్-సుజాత ఏకైక పుత్రిక అభిజ్ఞ పటేల్ - హేమంత్ పటేల్ వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూవరులను ముత్యాల పందిరిలో వేదమంత్రాల సాక్షిగా ఒక్కటవుతున్న ఈ జంటను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో విరజిల్లాలని అమృత అక్షంతలతో ఆశీర్వదించి దీవించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తో పాటు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో భానోత్ రవిచందర్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ములుగు జిల్లా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పీ4 నుంచి మరో విజయ ప్రస్థానం





**- 5,465 బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా కృషా? మిల్క్ యూనియన్**
**- గ్రామీణ నిరుపేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కొత్త ప్రయాణం**
**- ఈ మార్గదర్శనం ఎందరికో సూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లాజిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 17 పల్లె వెలుగు**

పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వినూత్న పీ4 విధానంలో మరో మైలురాయి. పాలు, పాల ఉత్పత్తులను విక్రయిస్తూ.. పాడి రైతుల సంక్షేమంతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కృషా? మిల్క్ యూనియన్ పీ4లో మేము సైతం అంటూ 5,465 గ్రామీణ బంగారు కుటుంబాలకు మార్గదర్శనం చేసేందుకు స్వఛరేదంగా ముందుకొచ్చింది. ఈ మేరకు కృషా? మిల్క్ యూనియన్ అధ్యక్షులు చలసాని ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు తాజాగా నందిగామ మండలం, మునగచర్లలో జరిగిన సామూహిక గోకులం కార్యక్రమం సందఠరేగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు ప్రమాణ పత్రాలు అందజేశారు. వత్సవాయి మండలం నుంచి 1,524 బంగారు కుటుంబాలు, పెనుగంచిప్రోలు మండలం నుంచి 1,192, విస్సన్నపేట మండలం నుంచి 1,255, విజయవాడ గ్రామీణ మండలం నుంచి 747, చందర్లపాడు నుంచి 747 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆంజనేయులు ప్రకటించారు. బంగారు కుటుంబాల ఆర్థికస్థితిగతులను అధ్యయనం చేసి.. వారి జీవితాలను సాధికారత దిశగా నడిపించేందుకు అవసరమైన చేయూత అందించనున్నట్లు పేర్కొన్నారు. పాడి పశువుల కొనుగోలుకు కేడీసీసీ ద్వారా ఇచ్చే రూ. లక్ష చొప్పున రుణాలకు సంబంధించి వడ్డీని యూనియన్ భరిస్తుందన్నారు. పశు గ్రాసంతో పాటు పశు వైద్యసేవలు వంటి విషయాలపై యూనియన్ ప్రత్యేకంగా దృష్టిసారిస్తుందని.. అవసరం మేరకు సామూహిక గోకులాలు ఏర్పాటుచేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపిస్తామన్నారు. మహిళా పాడి రైతులను కూడా పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని.. పాడితో కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి అడుగులువేస్తామన్నారు. బంగారు కుటుంబాలకు చెందిన సభ్యులకు అవసరం మేరకు ఆరోగ్య సేవలు కూడా అందిస్తామని వివరించారు. మేలు జాతి పశు సంతతి, పాల ఉత్పత్తి వృద్ధికి వీలుగా పెయ్యి దూడలు పుట్టేలా లక్ష డోసుల లింగ నిర్ధారిత వీర్యాన్ని అందించేందుకు రూ. కోటి సహాయాన్ని కూడా కృషా? మిల్క్ యూనియన్ ప్రకటించింది. రూ. 150 విలువైన ఒక్కో డోసుకు రూ. 100 రాయితీ ఇవ్వనున్నట్లు వివరించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రాన్ని మార్చే సత్తా పాడి పరిశ్రమకు ఉందని.. ఈ నేపథ్యంలో పాడితో పేదరికాన్ని తరిమికొట్టాలనే సంకల్పంతో వేల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చిన కృషా? మిల్క్ యూనియన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇదే సూర్తితో మరిన్ని యూనియన్లు, స్వఛరేద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, వ్యక్తులు.. ఇలా మనసున్న ప్రతిఒక్కరూ స్వఛరేదంగా ముందుకు రావొచ్చని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

## నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకలో మంత్రి లోకేశ్

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె నిశ్చితార్థ వేడుకకు విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులోని ఎస్ కన్వెన్షన్ లో జరిగిన ఈ వేడుకలో పాల్గొని కాబోయే దంపతులు శ్రీజ, పవన్ లను ఆశీర్వదించారు. పుష్పగుఛరే అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొనేందుకు పాలకొల్లు చేరుకున్న మంత్రి నారా లోకేశ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, నాయకులు గజమాలతో ఘనస్వాగతం పలికారు. మంత్రి నారా లోకేశ్ ను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష?, నర్సాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నర్సాపురం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పొత్తూరి రామాంజనేయ రాజు, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 20 వరకు అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ స్వీకరణ

'అన్నదాత సుఖీభవ' పథకానికి అర్హత ఉండీ, లబ్ధి పొందని రైతులు ఈనెల 20వ తేదీలోపు రైతు సేవా కేంద్రాల్లో గ్రీవెన్స్ మాడ్యూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ డిల్లీరావు ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. అర్హతను నిర్ధారించడంలో ఉన్నత స్థాయి పరిశీలన, ధ్రువీకరణలో తిరస్కరణకు గురైన రైతులు, పథకానికి అర్హులైనా ఈ-కేవైసీ చేసుకోక తిరస్కరణకు లోనైన రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించి, 'అన్నదాత సుఖీభవ' పోర్టల్‌లో తగిన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు నమోదు చేసుకోవాలని సూచించారు. జూలై 27వరకు స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి, వారిలో అర్హులను గుర్తించి, నిధులు జమ చేసినట్లు తెలిపారు. రెండో అవకాశంగా ఈనెల 20 వరకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తామని తెలిపారు. దీనిపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.



## రాగల 24 గంటల్లో బంగాళాఖాతంలో వాయుగుండం... ఏపీఎస్డీఎంఏ అలర్ట్
## మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని విపత్తుల సంస్థ అలర్ట్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురవనున్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలో పశ్చిమమధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్న అల్పపీడనం, మంగళవారం మధ్యాహ్నానికి ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఏపీఎస్డీఎంఏ స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అందువల్ల మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. అదేవిధంగా, నదులు, వాగుల సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

# ఎరువుల లెక్క పక్కాగా ఉండాలి..

**పక్కదారి పడితే క్రిమినల్ కేసులు**

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- అవకతవకలకు తావులేకుండా ఆకస్మిక తనిఖీలను విస్తృతం చెయ్యండి**

**- దుకాణాలు, సొసైటీల వద్ద కంట్రోల్ రూమ్ నంబర్ ప్రదర్శించండి**

**- నానో ఎరువుల వినియోగంతో డబ్బు ఆదాతో పాటు అదనపు ప్రయోజనాలు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 17 పల్లె వెలుగు** జిల్లాలో ఖరీఫ్ పనులు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో సమ ృద్ధిగా ఎరువులు అందుబాటులో ఉన్నాయని.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఒక్క కిలో కూడా ఎరువులు పక్కదారి పట్టకూడదని.. ఎవరైనా డైవర్షన్ కి పాల్పడితే క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు.ఆదివారం సాయంత్రం కలెక్టర్ లక్ష్మీశ.. వ్యవసాయ, సహకార, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో టెలీ కానారేన్స్ నిర్వహించారు. కొరత అనే మాటకు ఆస్కారం లేకుండా సమ ృద్ధిగా ఎరువులు ఉన్నాయని.. పక్కదారి పట్టకుండా, ప్రతి రైతుకూ న్యాయబద్ధంగా ఎరువులు పొందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రైతులు అవసరం మేరకు మాత్రమే ఎరువులు తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువుల సరఫరాకు సంబంధించి ప్రతి లెక్కా పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఫిజికల్, ఆన్‌లైన్ రికార్డులతో పాటు లావాదేవీలు పారదర్శకంగా ఉండాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 6,388 మెట్రిక్ టన్నుల యూరియాతో పాటు డీఏపీ, ఎంవోపీ, ఎస్ఎస్‌పీ కాంప్లెక్స్.. ఇలా మొత్తం 23,820 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువులను సరైన విధంగా వినియోగించాలని, అవసరానికి మించి తీసుకోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. నానో ఎరువుల వినియోగంతో బహుళ ప్రయోజనాలున్నాయని.. నానో యూరియా, నానో డీఏపీ వంటి వాటిని ఉపయోగించడం వల్ల పంట నాణ్యత, ఉత్పత్తి పెరగడంతో పాటు నేల, గాలి, నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు వీలుంటుందన్నారు. సంప్రదాయ ఎరువుల కంటే తక్కువ ధరలోనే ఇవి లభ్యమవుతాయని, చాలా తేలిగ్గా స్ప్రే చేయొచ్చని వివరించారు. ఎరువులు సరఫరాపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని, ఈ నంబర్ ను ఎరువులు దుకాణాలు, సొసైటీల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎరువులను అధిక ధరలకు అమ్మడం, ఇతర ప్రయోజనాలకు మళ్ళించడం వంటి వాటివి తారసపడితే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

**వర్షాలు, వరదలపై అప్రమత్తంగా ఉండాలి** వచ్చే మూడు




రోజుల పాటు భారీ వర్షాలు, వరదలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నదికి వెళ్లే మార్గాలు, వాగులు వంకల వద్ద బాగా కనిపించేలా హెచ్చరిక బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించారు. నిరంతరం అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు.టెలీ కానారేన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.మాధురి, కె.బాలక ృష?, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుని ఆచూకీని గంటన్నర వ్యవధిలో కనుగొని, వారి తల్లిదండ్రులకు అప్పగించిన నర్సాపురం టౌన్ పోలీసులు

**నర్సాపురం చీఫ్ బ్యూరో ఆగస్టు 17 పల్లె వెలుగు** తమ పిర్యాదుపై త్వరితగతిన స్పందించి, బిడ్డను తమకు అప్పగించిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి క ృతజ్ఞతలు తెలిపిన బాలుని తల్లిదండ్రులు

**కేసు వివరములు:** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, తుందుర్రు గ్రామానికి చెందిన ఆరేటి సూర్యనారాయణ మూర్తి కుటుంబం ఆగస్టు 14న తమ బంధువులైన కొయ్య చింతరావు కుమార్తె వివాహానికి నరసాపురం పట్టణం, పీచుపాలెం వచ్చారు. ఆగస్టు 15న సాయంత్రం 6 గంటల సమయంలో తిరిగి వెళ్లడానికి సిద్ధమవుతుండగా, వారి 7 సంవత్సరాల కుమారుడు ఆరేటి నవనీత్ కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు చుట్టూ పక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో, వారు వెంటనే రాత్రి 7 గంటలకు నరసాపురం టౌన్ పోలీసులను ఆశ్రయించారు. సమాచారం అందిన వెంటనే, నరసాపురం టౌన్ సీఐ బి. యాదగిరి గారు, మహిళా ఎస్ఐ సిహెచ్. జయలక్ష్మి తమ సిబ్బందితో కలిసి పీచుపాలెం చేరుకున్నారు.తప్పిపోయిన బాలుడి ఆచూకీ కోసం పోలీసులు తక్షణమే రంగంలోకి దిగి, నవనీత్ చివరగా కనిపించిన ప్రాంతాన్ని క్షుణ?ంగా పరిశీలించారు. సమీపంలోని సిసి కెమెరాలను పరిశీలించగా, రాత్రి 8:30 గంటల సమయానికి ఆ బాలుడు ఒక ఇంటి సన్ షేడ్ పైన, ఏసీ ఔట్ డోర్ యూనిట్ పక్కన కూర్చుని ఉండడాన్ని సీఐ గుర్తించి, బాలుడు నవనీత్‌ను అతని తల్లిదండ్రులుకు అప్పగించారు. వేగంగా స్పందించి, సమయసూర్తీతో కేవలం గంటన్నర వ్యవధిలోనే బాలుడుని సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించేందుకు నరసాపురం సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసర్ శ్రీ వేద పర్యవేక్షణలో విశేష క ృషి చేసిన నరసాపురం టౌన్ సీఐ బి. యాదగిరి, మహిళా ఎస్సై సిహెచ్. జయలక్ష్మి, మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ప్రత్యేకంగా అభినందించారు.

# జూదం మరియు కోడి, గొర్రె పందాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

**- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా జూదం మరియు కోడి, గొర్రె పందాలపై దాడులు చేపడుతున్న పోలీసు అధికారులు, సిబ్బందిు-లిలి

లిఈ సం.లో ఇప్పటి వరకు పేకాట ఆడుతున్న వారిపై 141 కేసులు నమోదు చేసి, 1031 మందిని అదుపులోకి తీసుకొని, రూ.24,07,398/- ల నగదును సీజ్ చేశామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ -

లిలిఅదే విధంగా ఈ సం.లో ఇప్పటి వరకు కోడి పందాలు ఆడుతున్న వారిపై 35 కేసులు నమోదు చేసి, 174 మందిని అదుపులోకి తీసుకొని రూ.1,13,679/- ల నగదు, 75 పందెం కోళ్ళను, 4 పొట్టేళ్లను స్వాధీనం చేసుకున్నామన్న జిల్లా ఎస్పీు-లిలి

**విజయనగరం చీఫ్ బ్యూరో ఆగస్టు 17 పల్లె వెలుగు** విజయనగరం జిల్లాలో జూదం మరియు కోడి, గొర్రె పందాలు నిర్వహిస్తే, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగష్టు 17న హెచ్చరించారు. ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిత్యం నిఘా పెట్టినట్లు, మరింత విస్త ృతంగా దాడులు నిర్వహిస్తున్నామన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని, వాటిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు. పేకాట మరియు కోడి, గొర్రె పందాలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై నిఘా పెట్టి దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని, తరుచూ పట్టుబడిన నిందితులపై బైండ్ ఓవర్ కేసులు కూడా నమోదు చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఇప్పటికే ఆదేశిస్తూ, స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో సంబంధిత పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా విస్త ృతంగా దాడులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామ శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, తోటలలోను, పాడుబడిన భవనాలలోను పేకాట మరియు కోడి, గొర్రె పందాలు ఆడుతున్నవారిపై పోలీసు అధికారులు, సిబ్బంది డ్రోన్స్ సహాయంతో దాడులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాలలో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేసి, పేకాట మరియు కోడి, గొర్రె పందాలు నిర్వహించే వారి సమాచారం ముందుగా సేకరించి దాడులు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా మహిళా పోలీసుల ద్వారా క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు పేకాట ఆడుతూ పట్టుబడ్డ 1031 మందిపై 141 కేసులు నమోదు చేసి, రూ.24,07,398 నగదును స్వాధీనం చేసుకున్నానుని, అదే విధంగా కోడి పందాలు అడుతూ పట్టుబడ్డ 174 మందిపై 35 కేసులు నమోదు చేసి, రూ.1,13,679 నగదు, 75 పందెం కోళ్ళను, 4 పొట్టేళ్లను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు విజ్ఞతతో వ్యవహరించాలని, ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన వద్దని, అసాంఘిక కార్యకలాపాల గురించిన ఏదైనా సమాచారాన్ని స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు అందించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ప్రజలకు కోరారు.

# నేను.. నా స్టీల్ ప్లేట్

**నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన ఓ న్యాయవాది వినూత్న ఆలోచన**

**ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా నిశ్శబ్ద ఉద్యమం**

**ఏ ఫంక్షన్‌కు వెళ్లినా వెంటే స్టీల్ ప్లేట్,గ్లాస్**



ప్లాస్టిక్, మైక్రో ప్లాస్టిక్ వంటివి మనిషి ఆరోగ్యానికి ప్రమాదకరమని నిపుణులు చెబుతుంటారు. ప్లాస్టిక్ ఏదో రూపంలో శరీరంలోకి ప్రవేశించి ప్రమాదకర జబ్బులను తెచ్చుకొనే పరిస్థితులను కూడా చూస్తూనే ఉన్నాం. నేడు ఏ ఫంక్షన్‌కు వెళ్లినా.. అక్కడ విందు భోజనం సమయంలో ప్లాస్టిక్ కవర్ పరిచి ఉండే పేపర్ ప్లేట్లనే ఎక్కువగా పెడుతుంటారు. అయితే ఈ విధానాన్ని నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన గరుడాద్రి సుదర్శన్ అనే న్యాయవాది తిరస్కరించారు. ప్లాస్టిక్ చట్రంలో పడిపోయిన జీవన విధానంలో మార్పు అవసరమనే నినాదంతో ఏ కార్యక్రమానికి వెళ్లినా.. అక్కడ భోజనం చేసేందుకు తన వెంట ఒక స్టీల్ ప్లేట్, గ్లాస్ తీసుకెళు న్నారు. ఆ ప్లేట్‌లోనే ఆహార పదార్థాలను పెట్టించుకుంటారు. ఎక్కడైనా టీ షాపునకు వెళ్లినా అక్కడ ప్లాస్టిక్ గ్లాస్ ఉంటే దానికి బదులు తన వెంట తెచ్చుకున్న స్టీల్ టీ గ్లాస్‌ను వాడుతుంటారు. ఇది చూడ్డానికి కొంత మందికి కాస్త విడ్డూరంగా అనిపించినా.. ప్లాస్టిక్ కారకాల వల్ల కలిగే ప్రమాదాన్ని ఆయన తన జీవన విధానంతో కళ్లకు కట్టినట్లుగా చూపిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యతిరేక నిశ్శబ్ద ఉద్యమాన్ని కొనసాగిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## లోన్ యాప్ బాధితులకు 48 లక్షలు రికవరీ

**వంద మంది బ్యాంకు ఖాతాల్లో జమ**

**క్రిప్టో కరెన్సీ రూపాయల్లోకి మార్పు**

**రాష్ట్రంలో తొలిసారి విశాఖ పోలీసుల కృషి**




సైబర్ నేరగాళ్ల నుంచి సొమ్ము రికవరీ చేయడంలో ఏపీ పోలీసులు సత్తా చాటుతుండగా... విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు రాష్ట్రంలోనే మొదటిసారిగా సీజ్ చేసిన క్రిప్టో కరెన్సీని మన రూపాయల్లోకి మార్చి బాధితుల బ్యాంకు ఖాతాల్లో వేశారు. వంద మంది బ్యాంకు ఖాతాల్లో రూ.48 లక్షలు జమ చేశారు. సైబర్ క్రైమ్ గణాంకాల ప్రకారం విశాఖ నగరంలో 295 మంది లోన్‌యాప్ బాధితులు ఉండగా.. సుమారు వంద మంది అధిక మొత్తంలో నష్టపోయారని గుర్తించామని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఇన్‌స్టంట్ లోన్‌యాప్‌లో సీజ్ అయిన క్రిప్టో కరెన్సీని ఇండియన్ కరెన్సీలోకి మార్చి, న్యాయపరమైన చర్యలు తీసుకుని బాధితుల ఖాతాల్లో రూ.48 లక్షలు జమ చేశామన్నారు. సైబర్ నేరగాళ్లు ఇచ్చే కమిషన్‌కు ఆశ పడి బ్యాంకు ఖాతా ప్రారంభించినా, అకౌంట్లు బదిలీ చేసినా, బ్యాంకు అధికారులు సరిగ్గా పరిశీలించకుండా కరెంట్ బ్యాంకు ఖాతాలు తెరిచినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం రిపోర్టింగ్ పోర్టల్ సైబర్‌క్రైమ్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ లేదా టోల్ ఫ్రీ నంబరు 1930 లేదా కమిషనర్ 7995095799 నంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి డబ్బు పోగొట్టుకుంటే గోల్డెన్ అవర్ (గంటలోపు)లో ఫిర్యాదు చేస్తే రికవరీ చేసుకోవచ్చన్నారు. జాప్యం చేస్తే ఆ డబ్బు మూల్ బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారని, తర్వాత వివిధ దేశాలకు క్రిప్టో కరెన్సీగా వెళ్లిపోతుందని, దానిని వెనక్కి తీసుకురావడం కష్టంగా మారుతుందని అన్నారు.

## అతి తక్కువ ఫీజుతో దుబాయ్ వర్చువల్ వీసా!

రిమోట్‌గా పనిచేసే భారతీయ ఉద్యోగులకు, నిపుణులకు దుబాయ్ ప్రభుత్వం ఒక అదుతేమైన అవకాశాన్ని అందిస్తోంది. దుబాయ్‌లో ఏడాది పాటు నివసిస్తూ, పని చేసేందుకు వీలు కల్పించే 'డిజిటల్ నోమాడ్ వీసా'ను అందుబాటులోకి తెచ్చింది. దీనిని 'వర్చువల్ వర్కింగ్ ప్రోగ్రామ్' అని కూడా పిలుస్తున్నారు. ఈ వీసా ద్వారా స్పాన్సర్ అవసరం లేకుండానే దుబాయ్‌లో నివసిస్తూ, తమ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించవచ్చు.

# దంచికొట్టిన వాన

అల్పపీడనం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో వానలు దంచికొడుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపిలేకుండా జడివాన కురుస్తూనే ఉంది. విశాఖ జిల్లా కాపులుప్పాడ లో 15.3, అల్లూరి జిల్లా పాడేరులో 13.4, అనకాపల్లి జిల్లా చీడికాడలో 12.3, శ్రీకాకుళం జిల్లా హరిపురంలో 12 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో గెడ్డలు, వాగులు ఉధ ృతంగా ప్రవహిస్తున్నాయి. మత్స్యగెడ్డ ఉగ్రరూపం దాల్చడంతో రాయిగెడ్డ కాజ్‌వే పైనుంచి వర్షం నీరు ప్రవహించింది. కాజ్‌వేకి అవతల ఉన్న గ్రామాల గిరిజనులు ఇళ్లకే పరిమితమయ్యారు. జి.మాడుగుల, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లోని గెడ్డలు ఉధ ృతంగా ప్రవహిస్తున్నాయి. పంట పొలాల్లో నీరు చేరడంతో చెరువులను తలపిస్తున్నాయి. అనకాపల్లి జిల్లాలోనూ లోతట్టు ప్రాంతాలు, రహదారులు జలమయమయ్యాయి. పలు చోట్ల వ ృక్షాలు నేలకొరిగాయి. చోడవరం మండలంలోని దుడ్డుపాలెంలో పిడుగుపాటుకు 30 గొర్రెలు మ ృతి చెందాయి. విశాఖ జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలకు కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ సోమవారం సెలవు ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లాలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో వర్షం నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. పంటపొలాలు చెరువుల్లా తయారయ్యాయి. మందసలో సముద్రం అల్లకల్లోలంగా మారి తీరంలోని పడవలు కొట్టుకుపోయాయి. సముద్రం ముందుకు రావడంతో తీరప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇక ఏలూరు జిల్లాలో కొల్లేరుకు ఎగువ నుంచి పెద్దఎత్తున వరద చేరడంతో లంక గ్రామాలను నీరు చుట్టుముట్టింది.

పెద్దఎడ్లగాడి నుంచి పెనుమాకలంకకు వెళ్లే రహదారిపై మూడ డుగుల మేర నీరు చేరడంతో రాకపోకలను నిలిపివేశారు. ప్రజలు ట్రాక్టర్లపై రాకపోకలు సాగిస్తున్నారు. మరో రెండు రోజుల్లో కొల్లేరుకు మరింత వరద నీరు పెరగనున్నట్టు హెచ్చరికలు చేయడంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో వర్షాలకు 24,500 ఎకరాల్లో పంట నీట మునిగింది. గత ఏడాది నాట్లుపూర్తిఅయిన తర్వాత 28వేల ఎకరాలల్లో వరి పొలాలు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది అదే పునరావ ృతం కానుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.



**క ృషా?, గోదావరిలో వరద ఉధ ృతి** క ృషా?నదిలో వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు 2,08,330 క్యూసెక్కుల వరద పులిచింతల ప్రాజెక్టుకు చేరుతోంది. మూసీనది నుంచి వస్తున్న నీరు కూడా పులిచింతలలో కలుస్తోంది. పులిచింతల నుంచి 1,93,885 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో పాటు మునేరు వాగు నుంచి వస్తున్న వరదతో ప్రకాశం బ్యారేజీలో నీటిమట్టం పెరిగింది. బ్యారేజీ 70 గేట్లను ఎత్తి 2,85,392 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి పంపుతున్నారు. గోదావరి లోనూ నీటిమట్టం భారీగా పెరుగుతోంది. భద్రాచలం వద్ద ఆదివారం నీటిమట్టం 33.60 అడుగులకు చేరింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వేలోకి అదనంగా వస్తున్న 5,14,353 క్యూసెక్కులను జలవనరుల శాఖ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ఎగువన 30.18 మీటర్లు, దిగువన 20.80 మీటర్ల నీటిమట్టం నమోదైంది.

## విశాఖను ముంచెత్తిన వాన.. జీవీఎంసీ హై అలర్ట్

సాగర నగరం విశాఖపట్నాన్ని ఆదివారం భారీ వర్షం ముంచెత్తింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వానకు నగరం అతలాకుతలమైంది. రోడ్లన్నీ చెరువులను తలపించడంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విశాఖ నగరంలో 5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, గాజువాక, పెద్ద గంట్యాడలో 6 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ముఖ్యంగా గాజువాకలోని డైరీ కాలనీ, హెచ్‌బీ కాలనీ, రిక్షా కాలనీ వంటి ప్రాంతాల్లో ఇళ్లలోకి సుమారు మూడు అడుగుల మేర వరద నీరు చేరింది. మరోవైపు, జ్ఞానాపురం, చిలకపేట, వన్ టౌన్ ఏరియాల్లో వరద ఉద్ధ ృతికి రాకపోకలు నిలిచిపోయాయి. హనుమంతవాక,


తాడిచెట్ల పాలెం వంటి కొండ ప్రాంతాల్లోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో జీవీఎంసీ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భారత వాతావరణ శాఖ మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు, ఉరుములు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించడంతో, కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అత్యవసర సహాయక చర్యల కోసం అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సహాయార్థం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. బాధితులు తమ సమస్యలను 1800 4250 0009 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కమిషనర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పాఠశాలలు,

కమ్యూనిటీ హాళ్లను పునరావాస కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు వివరించారు. రాష్ట్రంలోని ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ కావడంతో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

# పన్నులేనివి 1836

పిఠాపురం వ్యూ

**పైసలిచ్చుకో.. పన్ను తగ్గించుకో**
**ఇంకనూ మారని పుర సిబ్బంది తీరు**
**పన్నులు తగ్గించేసి.. అడ్డగోలుగా వేసేసి**
**ఇష్టానుసారంగా భవనాల పన్నులు**
**నగరాలు, పట్టణాల సర్వేలో వెల్లడి**
**ఇది అధికారికంగా బయటపడిన లెక్క**
**వాస్తవంలో 10 రెట్లు ఉండే అవకాశం**
**4,200 భవనాలకు పన్నులు తగ్గింపు**
**రూ.6 కోట్లకు పైగా ఆదాయానికి గండి**



పైసలిచ్చుకో.. పనికానిచ్చుకో.. ఇది ఎక్కడైనా పురపాలక సంఘాల సిబ్బంది తీరు.. మాకు పన్ను తగ్గాలండి బాబు అని మునిసిపల్ సిబ్బంది దగ్గరకు వెళితే అదెంత పని అంటారు.. మూమూళ్లు ఇస్తే చేసి పెట్టేస్తారు.. ఇలా పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, కార్పొరేషన్లల్లో ఆస్తి, కుళాయి పన్నుల విధింపు ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉంది. ఒక నిర్దిష్ట విధానం లేకపోవడం, అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ఆదాయానికి భారీగా గండి పడుతోంది. పట్టణాలు, నగరాల్లో వార్డు సచివాలయ సిబ్బంది, మునిసిపల్ అధికారులు, సిబ్బందితో బ ృందాలు ఏర్పాటు చేసి జీపీఎస్ ఆధారంగా సర్వే నిర్వహిస్తే మరిన్ని లోపాలు వెలుగుచేసే అవకాశం ఉందని విశ్రాంత మునిసిపల్ అధికారులు చెబుతున్నారు. అంతా అడ్డగోలు వ్యవహారమే. నాటి వైసీపీ ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గి పుర అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కొత్త నిర్మాణాలకు పన్నులే విధించకపోగా అప్పటి వరకూ ఉన్న ఆస్తిపన్నులను సైతం కేటగిరీలు, భవనాల కొలతలు మార్చివేసి పుర ఆదాయానికి గండికొట్టారు.ప్రస్తుతం ప్రత్యేక బ ృందాలు చేస్తున్న సర్వేలో అధికారులు చేసిన పలు అడ్డ గోలు వ్యవహారాలు బయ టపడుతున్నాయి. పన్నులు విధింపు, తగ్గింపువల్ల ఏడాదికి రూ.6 కోట్లకు పైగా పుర ఆదాయానికి గండిపడినట్టు వెలుగుచూడగా పూర్తిస్థాయిలో సర్వే నిర్వహిస్తే 10 రెట్లు పైగా ఉండే అవకాశం ఉంది. సర్వేలు, థర్డ్ పార్టీ అధికారుల బ ృం దాలు నిర్వహించిన తనిఖీల్లో వెలుగుచూసిన అంశా ల ఆధారంగా అప్పుడు పనిచేసిన బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు మునిసిపల్ ఉన్నతాధికారులు సిద్ధమవుతున్నారు.

**సిబ్బంది ఇష్టారాజ్యం..** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఉన్న పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, కార్పొరేషన్లలో గ ృహా లు, భవనాలు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్ల నిర్మాణం పూర్తి కాగానే వాటిని గుర్తించి రెవెన్యూ విభాగంలోని సిబ్బంది, అధికారులు కొలతలు తీసుకుని పన్నులు విధించాలి. పలు పట్టణాలు, నగరాల్లో ఈ ప్రక్రియ సజావుగా సాగలేదు. చాలా చోట్ల కొత్త నిర్మాణాలను గుర్తించే ప్రక్రియే నిర్వహించలేదు. దీనివల్ల పుర ఆదాయానికి ఏటా భారీగా గండి పడుతోంది.అప్పటికే పన్నులు విధించిన భవనాల కొలతలు తగ్గించి చూపించడం, వాణిజ్య సముదాయాలు, షాపులు ఉన్నా వాటిని నివాసగ ృహాలుగా చూపిం చి తక్కువ పన్నులు విధించి చూపారు. ఈ లొసుగులను మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కార్యాలయంలోని టెక్నికల్ టీమ్ గుర్తించింది.వీటన్నింటి వెనుక అప్పటి వైసీపీ నాయకులు,పుర ప్రతినిధులు ఒత్తిళ్లు ఉన్నట్టు సమాచారం.

**ఏ జిల్లాలో నిర్మాణాలెన్ని** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 1836 భవనాలకు అసలే పన్నులు విధించలేదని గుర్తించారు. అత్యధికంగా కాకినాడలో 365 నిర్మాణాలు ఉండగా రూ.1.33 కోట్లు ఆదాయాన్ని కార్పొరేషన్ కోల్పోతోంది.పిఠాపురంలో 67 నిర్మాణాలకు రూ.3.65 లక్షలు, పెద్దాపురంలో 148కి రూ.6.72 లక్షలు, గొల్లప్రోలులో 24కి రూ.71 వేలు, సామర్లకోటలో 85కి 1.71లక్షలు, తునిలో 33కి రూ.1.59 లక్షలు, ఏలేశ్వరంలో 51 నిర్మాణాలకు పన్నులు వేయకపోవడంతో 1.55 లక్షల ఆదాయానికి గండిపడింది. తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం కార్పొరేషన్ పరిధిలో 457 భవనాలు, నిర్మాణాలకు పన్నులు విధించకపోవడంవల్ల 59.49 లక్షలు, కొవ్వూరులో 70కి రూ.1.74 లక్షలు, నిడదవోలులో 213కి రూ.6.42 లక్షలు ఆదాయాన్ని పుర సంస్థలు కోల్పోయాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మునిసిపాలిటీ పరిధిలో 99 ని ర్మాణాలకు పన్నులు వేయకపోవడం వల్ల రూ.6.39 లక్షలు, మండపేటలో 112 నిర్మాణాలకు రూ.6.14 లక్ష లు, రామచంద్రపురంలో 52కి రూ.2.47లక్షలు, ముమ్మిడివరంలో 60 నిర్మాణాలకు పన్నులు వేయకపోవడం వల్ల రూ.1.30 లక్షల ఆదాయానికి గండిపడింది. ఇవి సర్వేలో వెలుగుచూసినవి మాత్రమే. వాస్తవంలో పిఠాపురంలో పన్నులు విధించని నిర్మాణాలు వెయ్యి వరకూ ఉండే అవకాశం ఉంది. కాకినాడ కార్పొరేషన్‌తో పాటు మిగిలిన పట్టణాల్లోనూ అదే పరిస్థితి ఉంది. 0ంతంతంత**అడ్డగోలు తగ్గింపులు** వాణిజ్య భవనాలను నివాసగ ృహాలుగా చూపించడం, కొలతలు తగ్గించడం, భవన పూర్తి విస్తీరా?లు పరిగణలోకి తీసుకోకపోవడం వంటి కారణాలతో భవనాలకు పన్నులు తగ్గించి చూపించినట్లు గుర్తించారు. దీనివల్ల 3032 అన్నిరకాల భవనాలకు సంబంధించి రూ.2.25 కోట్లు ఆదాయాన్ని పుర, స్థానిక సంస్థలు కోల్పోయాయి.దీంతో పాటు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కార్యాలయంలోని టెక్నికల్ టీమ్ ఆన్‌లైన్‌లో పన్నుల మదింపును పరిశీలించగా 1195 నిర్మాణాలకు విస్తీర?ం మార్పు లేకుండానే పన్నుల తగ్గించినట్టు గుర్తించారు. దీంతో వీటిపై మునిసిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు, సిబ్బందితో బ ృందాలు ఏర్పాటు చేసి జంబ్లింగ్ పద్ధతిలో తనిఖీలు చేశారు. ఇక్కడ మరో రూ.1.50 కోట్ల వరకూ తేడాలు గుర్తించినట్టు సమాచారం.

## జాతీయ రహదారులపై వాహనాల రద్దీ



ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని జాతీయ రహదారులపై ఆదివారం వాహనాల రద్దీ పెరిగింది. హైదరాబాద్-వరంగల్ 163వ జాతీయ రహదారి, విజయవాడ-హైదరాబాద్ 65వ నెంబరు జాతీయ రహదారి మీదుగా పెద్దసంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం, శని, ఆదివారాలు సెలవులు కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు తమ సొంత ప్రాంతాలకు గురు, శుక్రవారాల్లో తరలివెళ్లారు. సెలవులు ముగిసి సోమవారం విధులకు వెళ్లాల్సి ఉన్న నేపథ్యంలో తిరుగు పయనమయ్యారు. దీంతో ఆదివారం మధ్యాహ్నం నుంచి హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారులు వాహనాలతో కిక్కిరిశాయి. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ వద్ద గల టోల్‌ప్లాజాలోని కౌంటర్ల వద్ద సెన్సార్లు వేగంగా పని చేయకపోవడం, రెండు టోల్ కౌంటర్లు మూసి ఉండడంతో ఇక్కడ వాహనాలు బారులు తీరాయి. సాధారణ రోజుల్లో 10 నుంచి 12 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా ఆదివారం 20 వేల వాహనాలు ప్రయాణించాయి. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజాను దాటేందుకు ఒక్కో వాహనానికి ఏడు నిమిషాల సమయం పట్టింది. చిట్యాల మండలం పెద్దకాపర్తి సమీపంలో వంతెన నిర్మాణ పనులు జరుగుతుండడంతో ఇక్కడ వాహనాల ప్రయాణం ఆలస్యమైంది. చిట్యాల నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న చౌటుప్పల్‌కు వెళ్లేందుకు గంట సమయం పట్టిందని పలువురు ప్రయాణికులు తెలిపారు. ఇక్కడ సాధారణ రోజుల్లో 30 నుంచి 35 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, ఆదివారం 38 వేల వాహనాలు వెళ్లాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని హైదరాబాద్-వరంగల్ 163వ జాతీయ రహదారిపైనా వాహనాల రద్దీ పెరిగి బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి.

## కూతురి అప్పగింతలు చేస్తూ కుప్పకూలిన తల్లి



పెళ్లయి అత్తారింటికి వెళ్లిపోతున్న కూతురికి అప్పగింతలు చేస్తూ తీవ్ర భావోద్వేగానికి గురై గుండెపోటుతో ఆమె తల్లి మ ృతిచెందింది. ఈ విషాద ఘటన ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం అబ్బాసుపురం గ్రామంలో ఆదివారం జరిగింది. అబ్బాసుపురం గ్రామానికి చెందిన బానోత్ మోహిలాల్, కల్యాణి(40) దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నారు. వారి పెద్ద కుమార్తె సింధు వివాహం టేకులపల్లికి చెందిన బాలాజీతో ఆదివారం ఉదయం వైభవంగా జరిగింది. వివాహం అనంతరం సాయంత్రం అప్పగింతల కార్యక్రమం జరుగుతోంది. ఈ క్రమంలో అల్లుడితో పాటు వియ్యపువారికి కూతురిని అప్పగిస్తూ.. భావోద్వేగానికి గురైన కల్యాణి గుండెపోటుతో కుప్పకూలి మ ృతిచెందింది. ఆమె మ ృతితో పెళ్లింట విషాదం అలముకుంది.

## సౌదీలో కష్టాలు.. కన్నీళ్లు అనుభవించా



'సౌదీలో కష్టాలు.. కన్నీళ్లు అనుభవించా.. ఏడేళ్ల పాటు ఎడారి జీవితం నిత్య నరకంలా మారింది. డ్రైవర్ పనని ఖర్జూర తోటలో కూలీగా పెట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో భారత్‌కు రాగలిగాను' ఇది సౌదీలో నరకం అనుభవించిన హనుమకొండ జిల్లా వాసి తాళ్లపల్లి ఈశ్వర్ ఆవేదన. సౌదీ నుంచి ఆదివారం ఇంటికి చేరుకున్న ఆయన తన బాధను మీడియాతో వెళ్లబోసుకున్నారు. భీమదేవరపల్లి మండలంలోని కొప్పూర్ గ్రామానికి చెందిన ఈశ్వర్ ఆర్థిక ఇబ్బందులతో ఏడేళ్ల క్రితం సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ క్రమంలో వీసా, పాస్‌పోర్టు గడువు ముగియడంతో ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయాన్ని కుటుంబసభ్యులకు తెలియజేయడంతో వారు మంత్రి పొన్నం ప్రభాకర్ ద ృష్టికి తీసుకెళ్లారు.

# మత్స్యకారుల అభివ ృద్ధికి ప్రభుత్వం కృషి



తెలంగాణలో మత్స్యకారుల (గంగపుత్రుల) సంక్షేమం, మత్స్య పరిశ్రమ అభివ ృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గంగ తెప్పోత్సవం అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లో గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి పొన్నం మాట్లాడుతూ, చేపల వ ృత్తిదారులకు కోల్డ్ స్టోరేజీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గంగపుత్రుల సమస్యలపై ముఖ్యమంత్రితో ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవలే మత్స్యకారుల అభివ ృద్ధికి రూ. 120 కోట్లు విడుదల చేశామని కూడా ఆయన గుర్తు చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, చేపలంటేనే తెలంగాణ గుర్తుకు వచ్చేలా మత్స్య పరిశ్రమను అభివ ృద్ధి చేద్దామని సూచించారు. కుల వ ృత్తులన్నింటికీ పూర్వ వైభవం తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు వేస్తున్నారని ఆయన తెలిపారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, కుల వ ృత్తిదారులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం సరిగా వినియోగించుకోవడం లేదని విమర్శించారు. ఈ నిధులు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని, కేంద్రం 60 శాతం సబ్సిడీ ఇస్తున్నందున, రాష్ట్రం కూడా 40 శాతం సబ్సిడీ ఇవ్వాలని ఆయన కోరారు. గంగపుత్రులు చేపలు పట్టడంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముందు ఖైరతాబాద్ ఏడుగుళ్ల దేవాలయం నుంచి హుస్సేన్‌సాగర్‌లోని గంగమ్మ దేవాలయం వరకు భారీ శోభాయాత్ర జరిగింది. ఇందులో 250 బోనాలు, గంగతెప్పలు, వలలు, జోగిణీ మహిళల న ృత్యాలు, పోతరాజుల వీరంగాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అండతోనే ప్రభుత్వాలు: మహేశ్ గౌడ్** ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కలయికే భారతదేశమని.. మనం లేకుంటే దేశమే లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మన అండతోనే ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న వారు మతాల పేరుతో చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనార్టీల సమాఖ్య ఆధ్వర్యంలో జాతీయ సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మహేశ్‌గౌడ్‌తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. ముందుగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. మహారాష్ట్రలో మోదీ గెలవడానికి ఓట్ చోరీ చేశారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఐక్యంగా ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందని.. రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ల తర్వాత కూడా సామాజిక న్యాయంపై చర్చ జరుగుతోందని మంత్రి పొన్నం అన్నారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలు ఐక్యత పాటించాలని.. మన జాతి కోసం, సమస్యల పరిష్కారం కోసం కలిసి ఉద్యమించాలని చెప్పారు.

## పుట్టినరోజున బహుమతిగా యూరియా బస్తా



యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఓ వ్యక్తి తన మిత్రుని పుట్టిన రోజు సందరరేగా యూరియా బస్తాను బహుమతిగా ఇచ్చి సంతోషాన్ని నింపాడు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లికి చెందిన బొల్లు శివక ృష? (చింటు) పుట్టినరోజు సందరరేగా ఇనుగుర్తిలో ఆయన మిత్రుడు మలిశెట్టి శోభన్ కేక్ తీసుకువచ్చి కట్ చేయించాడు. అప్పటికే యూరియా బస్తాల టోకెన్ల కోసం శివక ృష? ప్రయత్నించగా అవి అందకపోవడంతో నిరుత్సాహంగా ఉన్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న శోభన్ ఓ యూరియా బస్తానే శివక ృష?కు బహుమతిగా ఇచ్చి ఆశ్చర్యపరిచాడు. మరోవైపు.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం విలేజి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే కూడలిలో రహదారిపై ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు యూరియా కోసం రాస్తారోకోకు దిగారు. అంతకుముందు కేసముద్రం, ధన్నసరి సొసైటీలకు ఒక లారీ యూరియా రావడంతో టోకెన్లను రైతువేదికలో ఇచ్చారు. దీనికోసం తెల్లవారుజాము నుంచే రైతులు భారీసంఖ్యలో రైతు వేదిక వద్దకు తరలివచ్చారు. టోకెన్లు అయిపోవడంతో మిగిలిన రైతులంతా బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు.

## ఆసియా కప్‌కు పాక్ జట్టు.. బాబర్ అజామ్, రిజ్వాన్‌లకు షాక్!

రాబోయే ఆసియా కప్ 2025 కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) సంచలన నిర?యం తీసుకుంది. జట్టుకు కీలక ఆటగాళ్లుగా ఉన్న స్టార్ బ్యాటర్లు బాబర్ అజామ్, వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్‌లను పక్కనపెడుతూ 17 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. జట్టుకు సల్మాన్ అలీ అఘాను కొత్త కెప్టెన్‌గా నియమించింది. యూఏఈ, అఫ్గానిస్థాన్‌లతో జరగనున్న ముక్కోణపు సిరీస్‌తో పాటు, ఆసియా కప్ కోసం కూడా ఇదే జట్టును పీసీబీ ఖరారు చేసింది. జట్టులో స్టార్ పేసర్ షహీన్ షా అఫ్రిది, ఫఖార్ జమాన్, హారీస్ రవూఫ్, హసన్ అలీ వంటి సీనియర్లకు చోటు కల్పించారు. వికెట్ కీపర్‌గా మహమ్మద్ హారీస్‌ను ఎంపిక చేశారు. అదే సమయంలో, సయీమ్ అయూబ్,

హసన్ నవాజ్ వంటి యువ ఆటగాళ్లకు కూడా అవకాశం ఇచ్చారు.ఆసియా కప్ 2025 టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ టోర్నీలో పాకిస్థాన్, భారత్, యూఏఈ, ఒమన్‌లతో కలిసి గ్రూప్ 'ఏ'లో ఉంది. పాకిస్థాన్ తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 12న ఒమన్‌తో ఆడనుంది. ఇక క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్ సెప్టెంబర్ 14న జరగనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 17న యూఏఈతో పాక్ తలపడనుంది.

**పాకిస్థాన్ జట్టు**

సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారిస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహమ్మద్ హారిస్ (వికెట్ కీపర్), మహమ్మద్ నవాజ్, మహమ్మద్ వసీం జూనియర్, సాహిబ్జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షహీన్ షా అఫ్రిది, సుఫియాన్ మోఖిమ్.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్




భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఖరారు చేసింది. మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్న సీనియర్ నేత సీపీ రాధాక ృష?న్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. రాధాక ృష?న్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన జార?ండ్ గవర్నర్‌గా, 1998 నుంచి 2004 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు సంఖ్యాబలం స్పష్టంగా ఉంది. సుమారు 422 మంది సభ్యుల మద్దతు ఉండటంతో రాధాక ృష?న్ విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 7న విడుదల చేసింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 9న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ కాగా, ఆగస్టు 22న నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర?యించారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నిక జరగనుంది. మరోవైపు, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి కూడా తమ తరఫున ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఎన్డీఏకు ఉన్న బలమైన సంఖ్యాబలం ముందు ప్రతిపక్ష అభ్యర్థి గెలుపు కష్టమేనని అర్థమవుతోంది. 0ంతంతంతంత

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com